VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ 47

విశాలాంధ్ర

706910

సంపుటి 27 సంచిక 207 | విజయవాడ 3—12—1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్ల ద్వారా	పోస్టు ద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించువారికి మాత్రమే వర్తించును.

వెలువడింది!
విశాలాంధ్ర డైరీ
వెల: రు. 1-75 నవ మాసుల్లో వెలువడింది!
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
చంద్రం బిల్డింగ్స్ — విజయవాడ-520004
విశాలాంధ్ర బుక్ హౌస్
విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, అనంతపురం, తిరుపతి, వరంగల్లు

తుపాను బాధిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాల పర్యవేక్షణకు అఖిలపక్ష కమిటీ

జనరల్ బాడీ, కార్యనిర్వాహక కమిటీల ఏర్పాటుకు గవర్నర్‌కు అధికారం

గందరగోళం మధ్య గవర్నర్ ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశం అర్థాంతరంగా ముగింపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 2

తుపాను బాధితులకు సహాయ కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షణకై గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ శుక్రవారం ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల, సంఘసేవా సంస్థల, సంఘ సేవకుల అఖిలపక్ష సమావేశం, రోజువారీ కార్యక్రమాల సమీక్షకు కొద్ది మందితో కార్యనిర్వాహక కమిటీని నియమించడానికి గవర్నర్‌కు అధికార మిచ్చింది.

రాజకీయపార్టీల నాయకుల, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులతో సమావేశస్థలము జూబిలీహాల్లో క్రిక్కిరిసిపోయింది. 11 గంటలకు ప్రారంభమయిన సమావేశం 15 నిముషాలలో అయోమయావస్థలో ముగిసింది. హాజరయిన పలువురు నాయకులు సమావేశము నిర్వహించిన తీరుపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి ఏర్పాటు ప్రధాన లక్ష్యం ప్రభుత్వ, ప్రైవేటు సంఘ సేవా సంస్థలు, వ్యక్తుల సహాయ, పునరావాస కార్యక్రమాలను సమన్వయం చేయటమని శ్రీమతి శారదా ముఖర్జీ సమావేశంలో తెలిపారు.

జిల్లా తాలూకా గ్రామస్థాయిలలో కూడ ఇటువంటి కమిటీలను ఏర్పాటు చేయవచ్చునన్నారు. సహాయ కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేట్లు చూసేందుకు అన్ని కమిటీలలో ప్రభుత్వ అధికారులు కూడా పాల్గొనేట్లు చూడటం జరుగుతుందని తెలిపారు.

రాజ్ భవన్‌లో రాష్ట్రస్థాయి కార్యాలయం ఏర్పాటు చేశారు. దానికి అవసరమైన సెక్రటేరియట్ సిబ్బంది ఒక ప్రభుత్వాధికారి నాయకత్వం వహిస్తారు.

అన్ని రాజకీయ పార్టీలను, స్వచ్ఛంద సంస్థలను, వ్యక్తులను, సహాయ కార్యక్రమాలతో సంబంధంగల ప్రభుత్వశాఖలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ విస్తృతమయిన జనరల్ బాడీని ఏర్పాటు చేయడానికి, అలాగే రోజువారీ కార్యక్రమాల నిర్వహణకు "రాష్ట్ర సహాయ కార్యనిర్వాహక కమిటీ"ని ఏర్పాటు చేయడానికి తనకు అధికారమివ్వాలని గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ సూచన చేశారు. ముందు వరుసలో కూర్చునివున్న శ్రీ అయ్యపురెడ్డి తదితర జనతాపార్టీ నాయకులు అంగీకారం తెలిపారు.

వెంటనే శ్రీ టి. ఎం. యస్. చలపతిరావు లేచి, కమిటీలు అవసరంలేదని సూచిస్తూ ధోరణిలో ప్రసంగాన్ని సాగించడంతో సభా వేదికలో కలకలం బయలుదేరింది. అప్పటికి పలువురు జనతాపార్టీ నాయకులు వేదిక సమీపానికి వచ్చి తాము ప్రసంగించడానికై చూస్తున్నారు.

పలువురు సభ్యులు ఒకేసారిగా మాట్లాడ ప్రారంభించడంతో గవర్నర్ సమావేశంలోని స్థితిలో మాటలు అధికమయ్యాయి. పనులు తప్పుదారి పట్టాయి. కార్యనిర్వాహక కమిటీ 5వ తేదీ రాజ్‌భవన్‌లో 11 గంటలకు సమావేశమై భవిష్యత్ కార్యాచరణను రూపకల్పన చేస్తుందని అని ప్రకటించి వెళ్ళిపోయారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సమావేశ ప్రారంభంలో సమావేశ ఉద్దేశాన్ని వివరిస్తూ కొద్ది నిముషాలు ప్రసంగించారు.

పలువురి అసంతృప్తి

సమావేశ నిర్వహణ తీరుపై, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ రహీంపుల్లా అసంతృప్తిని వెల్లడించారు. "తుపాను ప్రాంతంలో సహాయ చర్యలలో మునిగివున్న మేము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడానికి వచ్చిన మాకు అవకాశం కల్పించలేదు" అని వారు స్వచ్ఛంద సంస్థ నాయకులు వెలిబుచ్చారు.

కార్యనిర్వాహకకమిటీని ఏర్పాటుచేయటానికై అధికారాన్ని పొందటానికి ఇంత పెద్ద ప్రచారం, వ్యయప్రయాసలతో పలుపార్టీలను, స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానించవలసిన పనిలేదు. గవర్నర్, ముఖ్యమంత్రి తాము ఏర్పాటు చేయవచ్చునని శాసనసభ కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ అన్నారు.

వివిధ సూచనలతో గవర్నర్‌కు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించిన మార్క్సిస్టు పార్టీ నాయకులు కూడా సమావేశ నిర్వహణ తీరుపై అసంతృప్తి వెల్లడించారు.

సమావేశానికి పి. సి. సి. అధ్యక్షులు శ్రీ రహీంపుల్లా, రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు, మార్క్సిస్టుపార్టీ తరఫున శ్రీ సుందరయ్య, జనతాపార్టీ పక్షాన శ్రీ తెన్నేటి విశ్వనాథం లతో పాటు యింకా పలువురు నాయకులు కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, మహిళా, యువజన విద్యార్థి సంఘాలకు చెందిన ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, రాజీనామా చేసిన మంత్రులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తదితరులు హాజరయ్యారు.

వై. వి. కృష్ణారావు వ్యాఖ్య

శాసన మండలిలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు సమావేశ నిర్వహణ తీరుపై వ్యాఖ్యానిస్తూ ఇలా పేర్కొన్నారు:

"రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల యింకా యితర సంస్థల ప్రతినిధులతో జరిపిన చిన్న సమావేశం తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో తీవ్ర పరిస్థితి, వెంటనే చేపట్టవలసిన సహాయ చర్యలు చర్చించేందుకు ఈ సమావేశం అవకాశం కల్పించి వుండవలసింది."

"ప్రస్తుత సమావేశం అటువంటి ప్రయోజనాన్ని సాధించలేక పోయింది" అని అన్నారు.

చిలకలూరిపేట శాసనసభ్యుని రాజీనామా

హైదరాబాద్, డిసెంబరు 2

చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీ కె. సత్యనారాయణ శాసన సభ సభ్యత్వానికి, కాంగ్రెసుపార్టీకి రాజీనామా చేశారు.

తుపాను బాధిత ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా రాజీనామా చేసినట్లు తెలియవస్తోంది.

మంత్రులకు అదనపు శాఖల కేటాయింపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 2

రాష్ట్ర మంత్రివర్గం నుండి అయిదురు మంత్రులు రాజీనామా చేసినందువల్ల వారు నిర్వహిస్తున్న శాఖలను ఇతర మంత్రులకు వారి చిన్న అదనపు బాధ్యతలను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు కేటాయించారు.

రాజీనామా చేసిన మంత్రులశాఖల్లో వ్యవసాయ శాఖను శ్రీ టి. మెహరుల్ హుస్సేన్ రావు, ఆర్థిక శాఖను శ్రీ పట్లా సుబ్బారాయుడు, కార్మిక శాఖను శ్రీ కె. వి. కేశవులు ముఖ్యమంత్రి కేటాయించారు.

కమాండ్ ఏరియా అభివృద్ధి శ్రీ చేబ్రోలు హనుమయ్య, అగ్రో ఇండస్ట్రీస్ శ్రీ మహేంద్రనాథ్, చిన్న నీటి పారుదల శాఖ శ్రీ మునిస్వామి, గృహనిర్మాణ శాఖ శ్రీమతి లక్ష్మీదేవి నిర్వహిస్తారు.

ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలతో పాటు వైద్య ఆరోగ్యశాఖను ముఖ్యమంత్రి నిర్వహిస్తారు.

విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు రాజీనామా అంగీకరించలేదు. శ్రీ మండలికి తుపాను గురైన ప్రాంతాల్లో పునరావాస బాధ్యతలను అదనంగా కేటాయించారు.

రాజీనామా ఉపసంహరణ ప్రశ్నే లేదు

—శ్రీ మండలి వెల్లడి

అవనిగడ్డ, డిసెంబరు 2

వెంగళరావు మంత్రివర్గం నుండి గత వారం నైతిక సూత్రాల ఆధారంగా ప్రధమంగా రాజీనామా చేసిన విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు తన రాజీనామా ఉపసంహరించుకునే ప్రశ్నేలేదని నేడు సమాచార విలేకరికి తెలిపారు.

శ్రీ మండలి రాజీనామాను అంగీకరించలేదు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చేసిన ప్రకటనపై అడగగా, "నేను రాజీనామా చేశాను, అంగీకారం అయినా ఇష్టం. ముందు తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకునేది లేదు" అని అన్నారు.

తన గ్రామంలో మరో 5గురు మంత్రుల రాజీనామా పట్ల రాష్ట్ర మంత్రివర్గంపై ఎట్టి ప్రభావం వుంటుందని ప్రశ్నించగా "నాకేమీ తెలియదు. నేను జోస్యుడిని కాదు" అన్నారు శ్రీ మండలి.

అసెంబ్లీ సమావేశాల ఏర్పాటుకై డిమాండ్

హైదరాబాద్, డిసెంబరు 2

తుపాన్ బీభత్స కారణంగా వాటిల్లిన నష్టాన్ని సక్రమంగా అంచనావేసి సహాయ, పునరావాస కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికపై చేపట్టేందుకు వెంటనే నాలుగు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయవలసిందిగా శాసన సభ్యులు శ్రీ సి. వి. కె. రావు, శ్రీ సి. జనార్దనరెడ్డి గవర్నర్‌ను నేడు డిమాండ్ చేశారు.

అసెంబ్లీ రద్దుకై నానాజీదేశ్‌ముఖ్ తంతి

తుపానుకు గురైన ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టడంలో రాష్ట్రం విఫలమైన వివరాలను తెలుపుతూ, వెంటనే రాష్ట్రప్రభుత్వాన్ని రద్దు చెయ్యాలని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ (ఎం. పి) రాష్ట్రపతికి, ప్రధానికి, హోం మంత్రికి తంతి పంపారు.

తుపాను బాధిత ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన కేంద్ర నిపుణుల బృందంతో సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చర్చలు జరిపిన చిత్రం

దెబ్బతిన్న రైతాంగానికి వాణిజ్య సంస్థల సాయం

ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండంలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ శ్రీకృష్ణ సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 2

వివిధ ఆర్థిక సంస్థల ప్రతినిధుల సమావేశంలో తుపానువల్ల దెబ్బతిన్న రైతాంగానికి తోడ్పడే రీతిలో నిర్ణయాలు చేయాలని శాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు సమర్పించిన మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

ఈ రోజు జరిగే ఆర్థిక సంస్థల ప్రతినిధుల సమావేశంలో ప్రస్తావించిన అవసరమయిన చర్యలు తీసుకోవాలని ఈ మెమొరాండంలో కోరటం జరిగింది.

ఆ మెమొరాండంలో ఇలా వున్నది.

కొన్ని ప్రాంతాలలో పంట మూడు రోజులలో, మరికొన్ని ప్రాంతాలలో ఒక వారం రోజులలో వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయి. రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించేందుకుగాను ప్రతి జిల్లాలో ఏదో బ్యాంకు మార్గ దర్శకత్వంలో రైతులకు దెబ్బతిన్న కొత్తగా ప్రతి ఎకరాకు రు. 500 నుండి 1000 వరకు కొత్తగా రుణం ఇచ్చేందుకు ముందుకు రావాలి. పంటలు తుపానువల్ల దెబ్బతిన్న రైతులకు రు. 1500 ఇవ్వాలి. పేదలకు వడ్డీలేని రుణాలు, ప్రభుత్వ గతంలో డిపాజిట్ చేసినవారు మళ్ళీ అంతే ఉదారంగా యీ సహాయాన్ని అందచేయవచ్చును.

తుపాన్ సంభవించిన రోజునుండే వడ్డీ లేని పంటనష్టం వుండేందుకు, ఈ పంట నష్టానికి సంబంధించి రుణాలు వాయిదాకు, మూడు వార్షిక వాయిదాలలో యీ రుణాలను వసూలు చేసుకునేందుకు వివిధ బ్యాంకులు బ్యాంకులకు రిజర్వుబ్యాంక్ ఆదేశాలు జారీ చేయవలసి వుంటుంది.

తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలన్నింటికి తక్కువ వడ్డీ రేటును వర్తింపజేయాలి. ప్రస్తుతం దెబ్బతిన్న జిల్లాలలోనే గత అనేక సంవత్సరాలు రుణాల డిపాజిట్ల నిష్పత్తి చాలా తక్కువగా వున్నది. ఈ ప్రాంతాలలో బ్యాంకులలో డిపాజిట్లు కొరకు సమర్పించిన మొత్తాలు చాలా తక్కువగా వున్నాయి.

అందువల్ల రుణ సౌకర్యాలను ఉదారంగా కల్పించేందుకు ఆర్థిక సంస్థలు ముందుకు రావాలి. ఈ రుణ సౌకర్యాన్ని, అను, పునర్నిర్మాణ దశలో వర్తింపచేసి వాటి ఉత్పత్తి కార్యక్రమాలను పునరుద్ధరించేందుకు ఉదారంగా కల్పించేందుకు వీలైనంతవరకు చేయాలి.

మామూలు పరిస్థితులు తిరిగి నెలకొనేట్లు చేసేందుకు ఇది చాలా అవసరం.

డిసెంబరు 5 న బ్యాంకు ఉద్యోగులచే 2 గంటల సమ్మె

హైదరాబాదు, డిసెంబరు 2

"బోనస్" బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వాణిజ్య బ్యాంకుల ఉద్యోగులు డిసెంబరు 5 వ తేదీన 2 గంటల పాటు సమ్మె చెయ్యనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సుందరరావు నేడిక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు.

అఖిలభారత బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులందరూ బోనస్ బిల్లును వ్యతిరేకిస్తూ డిసెంబరు 5 వ తేదీ 2 గంటల పాటు సమ్మె చెయ్యనున్నట్లు అయన తెలిపారు. అరోజు బోనస్ బిల్లు లోక్‌సభలో చర్చకు వస్తుంది. దేశవ్యాపితంగా ఢిల్లీలోని పలుచోట్ల ప్రదర్శనలు జరుగుతాయి. (పి.టి.)

అత్యవసర పరిస్థితి ప్రకటన విచారణ పరిధిలోకి రాదు

షా కమిషన్‌కు శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 2

అత్యవసర పరిస్థితి ప్రకటన రాజ్యాంగబద్ధమైన చర్యఅని, అది రాజకీయ స్వభావం గలదని, అందువల్ల అత్యవసర పరిస్థితి ప్రకటన నుండి పర్యవసానంగా తలెత్తే అంశాలపై షా కమిషన్ విచారణ జరపజాలదని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు షా కమిషన్‌కు తెలియజేశారు.

సోమవారం ప్రారంభమయ్యే కమిషన్ విచారణకు హాజరు కాలేకపోతున్నానని తెలుపుతూ అత్యవసర పరిస్థితి ప్రకటనను పార్లమెంటు ధృవీకరించిందని, అందువల్ల ఆ కమిషన్ల చట్టం క్రింద నియమించబడిన కమిషన్లు దేశంలోని ఏ అధికారంకూడా పార్లమెంటు చేసిన చట్టం ఆధికారాలను పరిశీలించ వీలులేదని శ్రీమతి గాంధీ స్పష్టం చేశారు.

రాజ్యాంగ నిబంధనల ప్రకారం తాను నాయకత్వం వహించిన ప్రభుత్వం పార్లమెంటుకు మాత్రమే జవాబుదారిగా వుంటుందని షా కమిషన్‌కు పంపిన సమాధానంలో శ్రీమతి గాంధీ వివరించారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన ఒక మితిమీరిన చర్య అని నిర్ధారించడానికి తనకు ముందుగ అవకాశం పుచ్చుకోని గౌరవనీయులైన కమిషన్ నిర్ణయిస్తే, గౌరవనీయులైన కమిషన్ రాజ్యాంగ పరిధికి భిన్నంగా వ్యవహరిస్తున్నదని భావించవలసి వస్తుందని, దీనివల్ల పార్లమెంటు ఆధిక్యతలో తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయని, దీనివల్ల ఎన్నో రాజ్యాంగ సమస్యలు తలెత్తుతాయని శ్రీమతి గాంధీ అన్నారు.

పొగాకు రైతులకు తక్షణ సహాయానికై కృషి

పొగాకుబోర్డు సమావేశంలో శ్రీ మోహన్‌ధారియా సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల తుపాన్‌లో దెబ్బతిన్న జిల్లాలలో పొగాకు రైతులకు త్వరితంగా సహాయాన్ని అందచేయవలసినఅవశ్యకతను కేంద్రవాణిజ్య, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ మోహన్‌ధారియా నిన్న ఇక్కడ పొగాకు బోర్డు సమావేశంలో ప్రసంగిస్తూ నొక్కిచెప్పారు.

ఈ దెబ్బతిన్న ప్రాంతాలలో తిరిగి పొగాకు వేసేందుకు వలసిన సహాయాన్ని ప్రత్యేకించి విత్తనాలను సరఫరా చేయాలని అధికారులను కోరారు. పొగాకు పండించే ప్రాంతంలో సంభవించిన నష్టాలపైనా, చేపట్టబోయే సహాయ చర్యలపైన ప్రాథమిక నివేదికను బోర్డు సమర్పించింది.

పొగాకును విస్తారంగా పండించే గుంటూరుజిల్లాలోనే తుపానువల్ల ఎక్కువ నష్టం సంభవించింది. పొగాకు వేసిన 65 వేల హెక్టార్లలోనూ 45 వేల హెక్టార్లలో పంట పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రాంతాలలో తిరిగి నాటు వేయవలసి వుంటుంది. మిగతా ప్రాంతాలలో పంట పాక్షికంగా దెబ్బతిన్నది. ఈ దెబ్బతిన్న ప్రాంతంలో తిరిగి మొక్కలను నాటవలసి వుంటుంది.

పొగాకు ఉత్పత్తిదారులకు సహాయపడేందుకు ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందని, పొగాకు నిపుణుల ద్వారా ఆర్జించే గణనీయమైన విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుతుందని శ్రీ ధారియా హామి యిచ్చారు.

దేశంలో యీ సంవత్సరం సంభవించిన నూతన తుపాను గాయపడిన వారి పొగాకు సభ్యులను శ్రీ ధారియా కోరారు. సామూహిక న్యాయం అందించే సాధనంగా బోర్డు వ్యవహరించాలని కోరారు.

అనకాపల్లి స్కూలు ఆవరణలో తలదాచుకునే నిర్వాసితుల తొలగింపుకు అధికార్ల ఆదేశాలు

(విశాలాంధ్ర విలేకరి)

అనకాపల్లి, డిసెంబరు 2

ఇటీవల సంభవించిన తుపాన్ పరిస్థితి అనంతరం కొంపలుకోల్పోయిన అనకాపల్లి మున్సిపల్ స్కూల్ ఆవరణలో తలదాచుకుంటున్న 40 కుటుంబాలను వెళ్ళిపోవలసిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఈ రోజు స్కూలు ఆవరణలో ఉన్న చోట్ల రాష్ట్రనిర్వాసిత విద్యా సంస్థలు పనికి హాజరుకావాలని కోరుతూ వెళ్ళిపోవలసిందిగా ఆదేశించటం జరిగింది.

బలహీనవర్గాలకు చెందిన కుటుంబాలు తమ ఇండ్లు కోల్పోయినందున మున్సిపల్ స్కూలులో ఆశ్రయం పొందుతున్నారు. నిర్వాసితులకు కావలసిన ఏర్పాట్లు చేయకుండా పంపివేస్తున్నారు. నిర్వాసితులలో ఎక్కువమంది కార్మికులు, రిక్షాకార్మికులు వున్నారు. వారికి గృహవసతి కల్పించాలని ఆందోళనకు సిద్ధమవుతున్నారు. కొన్ని కుటుంబాలు తమ నివాసాలను రిక్షావర్కర్ల యూనియన్ నాయకులు శ్రీ రామ్మూర్తి తెలిపారు.

స్కూలు నిర్వాహకులు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఖాళీ చేయాలని కోరుతున్నారని, తమకు వెళ్ళేందుకు వేరే చోటు లేదని నిర్వాసితులు అంటున్నారు.

ప్రధాన స్కూలు భవనానికి ఎదురుగా వున్న ఆర్ అండ్ బి కల్యాణమండపంలో నిర్వాసితులు ప్రస్తుతం కాలక్షేపం చేస్తున్నారు.

తమకు సహాయం ఏమాత్రం అందటం లేదని శ్రీరాములు తదితరులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రు. 150 ఆర్థిక సహాయం, బియ్యం ఇంతవరకూ అందలేదు. ప్రభుత్వం అందచేస్తున్న ఆహారం పొట్లాలు మూడు రోజుల క్రితం నిలిపి వేశారు.

తాలూకాలోపంటనష్టం అంచనా వేయలేదు. బజారులో సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

అనకాపల్లికి చేరువలో వున్న శారదానది వరదల్లో దెబ్బతిన్న ప్రజలకు సహాయం అందలేదు. పరిశీలనానంతరం మున్సిపల్ కౌన్సిలర్ తిరిగి శ్రీ రామారావు, పంట నష్టపోయిన రైతులకు సహాయం అందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రస్తుతం మున్సిపల్ పరిమితుల్లో వున్న ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ సహాయం ఇవ్వాలని కోరారు.

ఉప్పెన ప్రమాదంనుండి రేపల్లె తాలూకాను కాపాడిన చిట్టడవులు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 2

నవంబరు 19 న సంభవించిన ఉప్పెన సముద్ర తీరానగల రేపల్లె తాలూకా గ్రామాలు చిట్టడవుల రక్షణ కారణంగా బయటపడ్డాయి.

ఇంగ్లాండ్ నుండి వచ్చిన నిపుణులు పరిశీలించారు. గుంటూరు జిల్లా తీరంలోని చిట్టడవులు ఉప్పెన తాకిడిని ఎదుర్కొన్నాయి. అయితే రేపల్లె తాలూకాలో అటవీశాఖ సముద్ర తీరంలో కొన్ని చోట్ల చిట్టడవులు నరికివేయబడ్డాయి. సముద్రపు నీరు గ్రామాలలోకి రాకుండా అవి ఆపాయి.

కృష్ణా నది సముద్రంలో కలిసే ప్రాంతంలో వున్న చిట్టడవుల వల్ల ఉప్పెన తీవ్రత తగ్గింది. చిట్టడవుల మధ్య 20 మైళ్ళ మేర ఉప్పెన నీరు వ్యాపించింది.

ప్రభుత్వరంగ బొగ్గుగనుల కార్మికులచే రు. 28.5 లక్షలు

దక్షిణాదిరాష్ట్రాల తుపాను బాధితుల నిమిత్తం

న్యూఢిల్లీ, డిసెంబరు 2

దక్షిణాది రాష్ట్రాలలోని తుపాను బాధితుల సహాయార్థం ప్రభుత్వ రంగంలోని బొగ్గుగని కార్మికులు విరాళంగా ఇచ్చిన రు. 28 లక్షల 50 వేలను కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్ నిన్న ప్రధాన మంత్రికి అందచేశారు.

ఇందులో రు. 15 1/2 లక్షలు ఆంధ్రప్రదేశ్‌కు, రు. 10 లక్షలు తమిళనాడుకు, రు. 2 లక్షలు కేరళకు, ఒక లక్ష పుదుచ్చేరికి ఇవ్వబడుతుంది.

కెనడా నుండి కోటి రూపాయల విరాళం

న్యూఢిల్లీ, డిసెంబరు 2

దక్షిణ భారతదేశంలో ఇటీవల సంభవించిన తుపాను బాధితులకు కోటి రూపాయల సహాయం అందించనున్నట్లు కెనడా ప్రభుత్వం, భారత ప్రభుత్వానికి తెలిపింది.

కెనడా రెడ్‌క్రాస్ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇంతవరకు కెనడా ప్రభుత్వం రు. 6 లక్షలు, ప్రైవేటు సంస్థలు రు. 1.6 లక్షలు విరాళాన్ని ఇచ్చాయి. ఇతర సంస్థలు కూడా రు. 45 లక్షల విలువ విరాళాలు పంపాయి.

శ్రద్ధాంజలి

నవంబరు 19 వ తేదీన వచ్చిన ఉప్పెన-పెనుతుపాను వలన వేలాది ప్రజలు మరణించిరి. వారిస్మృత్యర్థం ది. 3-12-77 శనివారం అనగా 15 వ రోజున ఉ॥ 11 గంటలకు రెండు నిమిషములు మౌనము పాటించవలసిందిగాను, సా॥ 6 గంటలకు బహిరంగ సభలలో మృతిచెందినవారికి శ్రద్ధాంజలి ఘటించవలసిందిగాను, నిరాశ్రయులైన లక్షలాదిబాధితులకు సహాయ సహకారములు అందచేయుటకు దీక్షవహించవలసిందిగాను కోరుచున్నాము.

గాంధీనగరం, విజయవాడ } ఉప్పెన బాధితుల సహాయకసమితి.

విశాలాంధ్ర

1977 డిసెంబరు 3 శనివారం

చేనేత, మత్స్య పారిశ్రామిక తదితర చేతి వృత్తులవారి దుర్భర స్థితి

తుఫాను ఉప్పెనల బీభత్సంలో ప్రాణ నష్టం, పంటల నష్టం, ఆస్తి నష్టం పెద్దఎత్తున సంభవించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం తరువాత రెండవ ప్రధాన వృత్తిగా ఉన్న చేనేత పరిశ్రమ తీవ్రమైన దెబ్బతింది. కోస్తా జిల్లాల్లో సుమారు 25 వేల మగ్గాలు ధ్వంసమయ్యాయి లక్షల కొలది చేనేతకారుల కుటుంబాల ఇళ్లు వాకిళ్లతో పాటు వృత్తి పరికరాలు కోల్పోవడంతో చేయడానికి పనిలేక, తినడానికి తిండిలేక-కష్టాలతో మాడుతున్నారు.

అదే విధంగా సముద్రతీర గ్రామాలలో వేలకువేలు మత్స్య పారిశ్రామిక కుటుంబాలు చేపలు పట్టడానికి వెళ్ళే పడవలు, వలలు సర్వస్వం కోల్పోయి తుపాను వచ్చినప్పటి నుండి యీనాటివరకు సముద్రంలో వేటకు వెళ్ళడానికి లేక యితర జీవనోపాధి లేక మాడిపోతున్నారు. రోడ్డు రవాణా మార్గాలు సరిగాలేని సముద్రతీర ప్రాంతాలలో విసిరివేయ బడినట్లు ఉండే వీరి పరిస్థితులు మరింత దుర్భరంగా ఉన్నాయి.

కేవలం చేపల పరిశ్రమమీదనే ఆధారపడి ఉండే కొల్లేరు ప్రాంతాల్లోని మత్స్యకారులు కూడా తుపాన్ ప్రమాదానికి గురై యిళ్లు వాకిళ్లు, వలలు మున్నగువాటిసన్నిటినీ కోల్పోయి చేసే పనిలేక పరిసర గ్రామాలకు వందలాదిగా వలసపోతున్నారు. ఇతర గ్రామీణ వృత్తులవారు కూడా యిదే విధంగా తుపాను బీభత్సానికి గురి అయినారు.

తుపాను, ఉప్పెనలకు గురియైన కోస్తా జిల్లాలో తిరిగి వ్యవసాయ పనులు పునః ప్రారంభం కావడానికి, లక్షలాది వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించడానికి ప్రభుత్వం ఎంత త్వరలో ఎంత పెద్దయెత్తున రుణ సహాయం చేయవలసి వుందో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఆ తరువాత ముఖ్య జీవనోపాధి కల్పించే చేనేత, మత్స్య పారిశ్రామిక తదితర వృత్తులవారికి పనులు కల్పించడం అంత శీఘ్రంగా చేపట్టవలసిన కార్యక్రమం లేనిపక్షంలో యీచేతి వృత్తులమీద ఆధారపడే లక్షలాదికుటుంబాలు ఆకలి మరణాలకు గురి అయ్యే ప్రమాదం లేకపోలేదు.

కోస్తా జిల్లాల్లో తుపానువల్ల నష్టపడిన చేనేత పారిశ్రామికులకు పునరావాసం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రు 3 కోట్ల 25 లక్షలు వ్యయం కాగల పథకాన్ని కేంద్రానికి సమర్పించినట్లు రాష్ట్ర చేనేత పరిశ్రమలమంత్రి తెలియజేశారు. ఇందులో 75లక్షల కొత్తచేనేమగ్గాలుకొనియివ్వడానికి రు. 50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సామాగ్రితో చేనేత పారిశ్రామికులకు యిళ్ళు నిర్మించడానికి వినియోగించ దలచినట్లు మంత్రి తెలిపారు. 'ఆప్కో' సంస్థ ద్వారా నూలు సరఫరా చేసి వారు నేసిన వస్త్రాల కొనుగోలుకు రు 2 కోట్లు వినియోగిస్తామని మంత్రి చెప్పారు

రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన రు. 3కోట్ల 25 లక్షల పథకం నిజానికి జరిగిన నష్టంతో పోల్చుకుంటే ఏ మూలకు సరిపోదు. ఇంకా రెండింతలైనా చేనేత పారిశ్రామికులకు సహాయం అందించడం అవసరం ప్రభుత్వం యిచ్చే ఈ కనీస సాయం కూడా ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణం అందించేటట్లు చూడటం అవసరం, వారికి బ్యాంకు లిచ్చిన రుణాల వసూళ్ళు వాయిదా, అదనపు రుణాలు మంజూరు వెంటనే జరగాలి పునరావాస కల్పించే వరకు వారికిఉచితంగా ఆహార ధాన్యాలు సరఫరా చేయాలి

అదేవిధంగా మత్స్య పారిశ్రామికులకు వలలు, పడవలు మున్నగు వాటిని శీఘ్రగతిని అందజేయాలి పడవల మరమ్మతులకు ప్రత్యేక సహాయం యివ్వాలి ఇన్సూరెన్సు చేసిన మర పడవలకు వెంటనే పరిహారం యిప్పించాలి. ఈలోగా వారికి ఉచితంగా ఆహార ధాన్యాలు సరఫరా చేయాలి

చేనేత, మత్స్య పారిశ్రామిక తదితర చేతివృత్తుల వారికి పునరావాసం కల్పించడం ఒక ప్రత్యేక బాధ్యతగా జిల్లా అధికారులను ఆదేశించి అందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినప్పుడు గాని నేడున్న దుర్భర పరిస్థితులనుండి వారిని రక్షించడం సాధ్యం కాదు.

జనవరి 1 నుండి కార్టర్ పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ జనవరి 1 వ తేదీనుండి 3వ తేదీవరకు ఇండియాలో పర్యటిస్తారని నిన్న రాత్రి యిక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

కార్టర్‌వెంట ఆయన భార్యకూడా వస్తారు. కార్టర్ బృందంలోని యితర సభ్యుల వివరాలు గురించి అధికార ప్రకటన ఏమీ తెలుపలేదు.

ఇండియాలో వారు జరిపే పర్యటన కార్యక్రమం [illegible] ఖరారు కావలసి వుంది.

భారత - అమెరికా [illegible] ఏర్పాటు చేయడానికి 9 మందిసభ్యులుగల అమెరికా అధికారుల బృందం డిసెంబరు 15 న యిక్కడకు చేరుకుంటుంది.

ఈజిప్టు రాయబారి రాజీనామా

సాదత్ విధానంపై

బెల్‌గ్రేడ్, డిసెంబరు 2

యుగొస్లావియా సంకీర్ణంపై ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ అనుసరిస్తున్న విధానానికి నిరసనగా యుగోస్లావియాలోఉన్న ఈజిప్టు రాయబారి నూరాద్ ఘాలెబ్ నిన్న రాజీనామా చేశారు.

ఆయన ఎ.ఎఫ్.పి. విలేకరితో మాట్లాడుతూ "అధ్యక్షుడు సాదత్ విధానాన్ని నేను బలపరచ లేను" అన్నారు.

అంతకు ముందు విదేశాంగ మంత్రిగా వున్న ఫాహ్మి 1974 జూలై 1 న యుగోస్లావియాలో రాయబారిగా నియమించబడ్డారు.

పాక్ ఫెడరల్ భద్రతా దళం రద్దు

న్యూఢిల్లీ, డిసెంబరు 2

పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన ఫెడరల్ భద్రతా దళాన్ని రద్దు చేయాలని సైనిక ప్రభుత్వం నిన్న నిర్ణయం తీసుకున్నదని పాక్ రేడియో ప్రకటించింది.

ఫెడరల్ భద్రతా దళాల సమీక్షపై అంచనా వేసేందుకు చీఫ్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ జియాఉల్-హక్ ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులకు అనుగుణంగా ఈ నిర్ణయాన్ని తీసుకోవటం జరిగింది.

రాజకీయ ప్రయోజనాలకోసం, అణిచివేతకు ఫెడరల్ భద్రతా దళాన్ని ఒక సాధనంగా ఉపయోగించటం జరిగిందనే అభిప్రాయాన్ని కమిటీ వ్యక్తం చేసింది.

ఈ భద్రతా దళంలో 40 వేల మంది వున్నారు. ఈ దళాన్ని రాజకీయప్రత్యర్థులపై ప్రయోగించేటట్లు [illegible] ఉపయోగించారనే ఆరోపణ వున్నది.

పావాలెన్ కంపెనీపై పెనాల్టీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 2

విదేశీ మారక ద్రవ్య నిబంధనల చట్టాన్ని ఉల్లంఘించినందుకు పావాలెన్ కంపెనీపై ప్రభుత్వం రు. 6 వేల పెనాల్టీ విధించింది.

ఈ కంపెనీపై పెట్టిన మరో రెండు కేసులను ఉపసంహరించటం జరిగిందని మొన్న రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ సతీష్ అగర్వాల్ తెలిపారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కళ్యాణరాయ్ ప్రశ్నకు సమాధానమిస్తూ యీ కంపెనీపై గల నాలుగవ కేసు అడ్జుడికేషను ముందు పెండింగ్‌లో వుందన్నారు.

కలకత్తాలోని షా వాలెస్ కంపెనీ ఆఫీసు రోను, దాని అనుబంధ సంస్థల కార్యాలయాలలోను 1972 నవంబరు, డిసెంబర్‌లలో సోదా చేసి కొన్ని డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. అనంతరం జరిపిన విచారణ ఆధారంగా కంపెనీకి కూడా సంజాయిషీ నోటీసు లివ్వటం జరిగింది.

ఆంధ్రా, కర్నాటకల్లో కాంగ్రెస్ సమస్యలు

కాంగ్రెసు కార్యవర్గం చర్చించనున్నట్లు శ్రీ అర్స్ వెల్లడి

బెంగుళూరు, డిసెంబరు 2

కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లలోని కాంగ్రెసుపార్టీలోని సంక్షోభం డిసెంబరు 5వ తేదీన న్యూఢిల్లీలో జరుగనున్న కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చర్చకు వస్తుందని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ విలేకరులకు చెప్పారు.

ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ సమావేశం యొక్క ఖచ్చితమైన ఎజెండా యింకా తెలియదని, ఆయినప్పటికీ ఈ రెండు రాష్ట్రాలలో పార్టీలు, సమస్యలు చర్చకు వస్తాయని ఢిల్లీలో అనుకుంటున్నారని శ్రీ అర్స్ చెప్పారు.

నూతన అధ్యక్షుని ఎన్నికకు త్వరగా ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న తన డిమాండ్‌ను అంగీకరించకపోతే [illegible] ప్రాంతీయ పార్టీ ఏర్పరిచే ప్రతిపాదన వున్నదా అని ప్రశ్నించగా సమాధానం [illegible].

పత్తి రైతులకు రుణాలు, ఎరువుల సాయమివ్వాలి

పత్తి ఉత్పత్తిదార్ల సంఘం విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబరు 2

తుపానువల్ల పత్తి పంటకు రు. 100 కోట్లు నష్టం వచ్చినందువల్ల రైతాంగానికి సాయ సహాయంగా [illegible] రుణాలు, ఎరువులు, ప్రత్యామ్నాయ విత్తనాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ పత్తి ఉత్పత్తిదార్ల సంఘంకోరింది.

సంఘ అధ్యక్షుడు, శ్రీ సాదిరి ఇన్నారావు ప్రధాన కార్యదర్శి శ్రీ బాసిరెడ్డి సుబ్బారెడ్డి రావు నేడొక ప్రకటనలో ఇలా తెలిపారు:

రాష్ట్రంలోని 14 జిల్లాలలో 9.5 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది పత్తిని వేశారు. వైశాఖ ఎకరాకు రు 3 వేలు [illegible]. 1977 లో ఇచ్చిన రుణాలన్నీ పత్తి పంట [illegible] తుపానుతో చేయాలి.

గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల్లో 3 లక్షల ఎకరాల్లో 20 లక్షల క్వింటాళ్ళ పత్తి [రు. 100 కోట్ల విలువ] నాశనమయింది.

విజయవాడ నుండి [illegible] పూర్తిగా సర్వనాశనమయ్యాయి. ఎకరాకు రెండు బస్తాల యూరియా ఉచితంగా ఇవ్వాలి. ఎకరాకు రు. 500 రుణం, మరో రు. 500 అదనంగా యివ్వాలి. [illegible]

శిస్తుల రద్దుకై ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు సమితి డిమాండ్

ఒంగోలు, డిసెంబరు 2

ఇటీవల సంభవించిన తుపానువల్ల తాలూకాలో పొగాకు, ప్రత్తి, వరి, ధనియాలు తదితర పైర్లు అన్నీ ధ్వంసం అయిపోయి నందున రైతాంగం తీరని బాధలకు గురైనారని అందుచేత వెంటనే శిస్తులు రద్దు చేయాలని, ఒంగోలు తాలూకా కమ్యూనిస్టుసమితి, శాఖా కార్యదర్శుల విస్తృత సమావేశం ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో 27 వ తేదీన శ్రీ ఎస్. కోటయ్య అధ్యక్షతన జరిగింది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు సమావేశం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ తాలూకాలో పేద లకు యింటి స్థలాలు, బంజర్లకు పట్టాలు యిచ్చుటకు ప్రభుత్వ అధికారులు తీవ్ర ఆటంకం చేస్తున్నారని విమర్శించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ బొల్లపాటి అర్జయ్య, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర సమితి నిర్ణయాలు వివరించారు. జిల్లా వ్యవసాయకార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మిరియాల వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తూ - హరిజన, గిరిజన, బలహీన వర్గాల పరిరక్షణకు యింటి స్థలాలు, బంజరు భూములు యివ్వటంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా జనవరి 9 నుండి 13 వరకు జరుగనున్న జాతీయ సత్యాగ్రహంలో ప్రతి పార్టీ సభ్యుడు పాల్గొనాలని కోరారు.

ఇటీవల వచ్చిన తుపానుకు గ్రామాలలో జరిగిన నష్టాన్ని వివరించారు.

సభ్యులు వారి వారి గ్రామాలలో జరిగిన నష్టాన్ని వివరించారు.

అనంతరం తాలూకాలో శిస్తులు రద్దు చేయాలని, పడిపోయిన ఇళ్లకు సబ్సిడీ యివ్వాలని, సముద్రతీర ప్రాంతాలలో అధికంగా దాగా నష్టపడిన పల్లెకారులకు వెంటనే ఆర్థికసహాయం చేయాలని, రైతులకు బ్యాంకులద్వారా రుణసహాయం అందజేయాలని కోరుతూ తీర్మానించారు.

ప్రసాద్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆయన తన ప్రకటనలో యింకా యిలా తెలిపారు:

వినుకొండతాలూకా ఈపూరు గ్రామానికి చెందిన 12 మంది హరిజనులు చినిగిన దుస్తులతో [illegible] కోతలకు వెళ్ళి మరణించారు. వీరిలో బతికి బయటపడ్డ వీరి బంధువు శ్రీ యేసోబు ఈ విషయం చెప్పారు. యేసోబు అల్లుడు, అతని బంధువులు ఈపూరు వారు. తుపానులో కొట్టుకొని పోయి మరణించారు.

వేల్పూరు గ్రామానికి చెందినవారు 45 మంది మరణించారు. చీకటీల హెచ్చింపల్లె గుండ్లకమ్మలో వరదకు లారీ కొట్టుకొని పోయి నల్గురు బాల, బాలికలు మరణించారు. ఒక బాలిక శవం దొరికింది. కొట్టుకొనిపోయిన మిగతా ముగ్గురు బాలికల శవాలు దొరకనందున వీరికి సహాయనిధి ఏలాయివ్వాలి ? చనిపోయిన విషయం నిజమో ? కాదో ఎలా తెలుసుకునేది అని రెవిన్యూ అధికారులు ప్రశ్నిస్తున్నారు. గ్రామోద్యోగులు పలువిన్నవించినా అధికారులు నమ్మటంలేదు. గనుక అందరికీ సహాయనిధి యివ్వాలని కోరుతున్నాను.

విసుకొండ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి విజ్ఞప్తి

వినుకొండ, డిసెంబరు 2

తుపాను బీభత్సానికి గురై మృతిచెందిన వారందరి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా వినుకొండ తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. శివ

సిసి కళాకారులచే ముఖ్యమంత్రికి నిధి సహాయం

హైదరాబాదు, డిసెంబరు 1

హైదరాబాదులోని తెలుగు సినీ కళాకారుల సంఘం నిన్న ఒంటిగంటలో సినీ హీరోలు తిరిగి సేకరించిన తుపాన్ సహాయనిధి రు. 23,162 లను నేడు ముఖ్యమంత్రికి అందజేశారు.

సంఘ అధ్యక్షుడు కార్టర్ [illegible] నేడు ముఖ్యమంత్రికి తాము సేకరించినమొత్తం కంటేకాకుండా రు. 26 వేల మిల్లుధనం, కొత్తవస్త్రాలు, పాతవస్త్రాలు, మందులనుకూడా ముఖ్యమంత్రికి అందించారు.

ఈ నిధి సేకరణలో అనాటి ప్రదర్శనలో పాల్గొన్న శ్రీ శోభన్‌బాబు, తన వ్యక్తిగత విరాళం రు. 5 వేలు కూడా ముఖ్యమంత్రికి యిచ్చారు.

ఉన్నం పిచ్చినాటక రూపంలో వసూలైన విరాళాల లెక్కింపు నిన్న పూర్తయిందని ఇందుకు [illegible] కొనసాగినట్లు, రాష్ట్ర సినిమాటోగ్రాఫ్ శాఖ మంత్రి మాణిక్‌రావు విశాలాంధ్ర ప్రతినిధికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు అధికార్ల సహకారం లభించిందని, ఆనాటి ప్రదర్శనను సంకల్పించిన సినీ కళాకారుల సంఘానికి, నాకు సహకరించిన నటులకు, సహకరించిన హైదరాబాద్ సినీ గోయర్స్ అసోసియేషన్ సభ్యులకు, చిత్ర పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ సిబ్బందికి శ్రీ మాణిక్ అభినందనలు తెలిపారు.

కలెక్టరు ఆఫీసుకు రైతుల ప్రదర్శన

గుంటూరు, డిసెంబరు 1

గుంటూరులో ఈరోజు ఉదయం సంగడిగుంటనుండి రైతులు శ్రీ ఊ. వి. కృష్ణారావు, శ్రీ కాలయ్య, శ్రీ నాయుడమ్మ, శ్రీ జె. ఎల్లమంద, శ్రీ సుబ్బారావు ప్రభృతుల నాయకత్వాన యిక్కడి కలెక్టరు ఆఫీసుకు ప్రదర్శనగా వెళ్లారు.

రైతులకు మందులు, ఎరువులు ఉచితంగా సప్లయి చేయాలని బ్యాంకు అప్పులు మంజూరు చేయాలని కలెక్టరుకు సమర్పించిన మెమోరాండంలో తెలిపారు.

(వి.వి.)

దివిసీమలో సహాయ కార్యక్రమాలు

విజయవాడ, డిసెంబరు 1

తుపాన్, ఉప్పెనసంభవించినప్రాంతాల్లో త్రాగు నీటికొరకై 26 పంపులను యింత వరకు నెలకొల్పారు. మరికొన్నింటిని సిద్ధంగా వుంచారు. ఉప్పెనకుగురైన గ్రామాల నుండి వుప్పునీటి వెలుపలికి పంపేందుకు 10 హార్స్‌పవర్ పంపులను ఏర్పాటు చేశారు.

ఇంతవరకు దివి తాలూకాలో 3,850 క్వింటాళ్ళ బియ్యం, 82,026 బట్టలు దాదాపు 50 వేల రొట్టెముక్కలు, 3,131 బస్తాల బియ్యం పండిన ఆహారం తుపాన్ బాధితులకు అందజేశారు. కాలువలు కూడా నిలిపివేసినట్లు కోడూరువద్ద జనరేటర్‌ను వినియోగిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డ్రైనేజ్) తెలిపారు, కోడూరు నాగాయలంకలకుబియ్యంతో ఈరోజు సరఫరాజరుపుతుందని పహమోళ్ళరం, దింటిమొరకలలో రేషన్ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామని స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి తెలిపారు.

25 ఏళ్ళ క్రితం-నేడు

విశాలాంధ్ర

బుధవారం, డిసెంబరు 3 1952

కృష్ణనీటిని దక్షిణాదికి తరలించడం రాజాజీ తరం కాదు

ప్రొద్దుటూరు, నవంబరు 30

కృష్ణా-పెన్నారు నిర్మిస్తే తరలింపుకు పోయేది రాయలసీమయువకుల రక్తప్రవాహం గాని, కృష్ణా జలాలు మాత్రంకాదని శ్రీ చంద్రపుల్లారెడ్డి నేడు యిక్కడ కడపజిల్లా ప్రాజెక్టుల మహాసభ సందర్భంలో జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

ఉప ఎన్నికలు జరిగేచోట మంత్రుల పర్యటనలు: మద్రాసు అసెంబ్లీలో ప్రశ్నలు

మద్రాసు, డిసెంబరు 2

అసెంబ్లీకి ఉప ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాలలో మంత్రులు పర్యటించరాదని షరతులు విధించ వీలులేదని ముఖ్యమంత్రి రాజగోపాలాచారి ఈ వేళ అసెంబ్లీలో శ్రీ కొడుగంటి గోవిందరావు (కమ్యూనిస్టు)గారి ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఆంధ్రా యూనివర్సిటీ వారికి విజ్ఞప్తి

మహాశయా,

ఈ నెల 19వ తేదీన సంభవించిన భయంకరమైన తుపాను, ఉప్పెనకు కృష్ణా, గుంటూరు జిల్లాలలోని కొన్ని గ్రామాలు గడ్డిపోచకూడా మిగులకుండా కొట్టుకుపోయిన సందర్భములో బ్రతికి బయటపడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ క్రింది సూచించిన సహాయం, సహకారాలను అందించవలసిందిగా యూనివర్సిటీవారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

1978 మార్చి పరీక్షలకు హాజరగు విద్యార్థులకు, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు కట్టుటకు గడువు పెంచవలెను. సర్టిఫికెట్లు పోగొట్టుకున్న విద్యార్థులకు డూప్లికేట్ సర్టిఫికెట్లు, వారి అర్జీలను తెలుసుకొని, నిబంధనలను సడలించి మరలా వెంటనే జారీ చేయవలయును.

సమస్తం కోల్పోయి దిక్కులేని తమవంటి నిరాశ్రయులకు, ఉపకార వేతనములు [illegible] విద్యార్థులకు [illegible] ఫీజులు రద్దు చేయవలయును.

ఈ యా వర్గములకు చెందిన విద్యార్థులకు టెక్స్ట్ బుక్కులు [illegible] సరఫరా చేయవలయును.

ఇళ్లు వాకిళ్లు, ఆస్తిపాస్తులు, బట్టలు కోల్పోయి తీవ్రమైన మానసిక క్షోభకు గురియైన విద్యార్థులు చదివి వచ్చేనెలలో జరిగే పరీక్షలకు హాజరయ్యే పరిస్థితిలో లేరు గనుక పరీక్షలను వాయిదావేసి స్పెషల్ [illegible] మాసాంతములో గాని, మే నెలలోగాని నిర్వహించ వలయును.

పై సూచనలను యూనివర్సిటీవారు, ప్రభుత్వ పరిశీలించి తగు ఏర్పాట్లను చేసి మృత్యువాతనుండి బయటపడి సమస్తమును కోల్పోయి, నిరాశ్రయులైన విద్యార్థులకు సహాయపడవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

ఇట్లు,

ఇ. రాజారత్నం

(ఉప్పెనలో నాను రూపాలు లేకుండా పోయిన రంగనాయకమ్మపేట) బందరు తాలూకా.

తుపానుకు మురుగు వరద తోడై ముంపుకు గురైన శేకూరు

మహాశయా !

గుంటూరు తాలూకాలో శేకూరు వందా యతి మేజరు పంచాయతీ. తాలూకాకు చివరి గ్రామము. ఈ సంవత్సరము తుపాను సందర్భముగా సుమారు 1870 పూరిళ్ళు, అనేక వందల యకరాల పంట తోటలు, కళ్ళాలపనులు, వరిచేలు నేలపాలైనవి. యీ గ్రామంలో యిప్పుడున్న భాగము మాది యితులు, లూటివృలు, గొరకలున్నారు. అందరూ యుకానము లోపూనా గల సన్నకారు రైతులు.

మా గ్రామము ప్రక్కనూ గల గుంటూరు నల్లా మురుగు కాల్వ గుండా మంగళగిరి, దుగ్గిరాల ప్రాంతమునుండి వచ్చు మురుగు వలన మా పొలాలకు ప్రతి సంవత్సరము వరదలు గుని అగుచున్నవి. ఈ మురుగు పోవు టకు సంగం జాగర్లమూడి వద్ద గల టన్నెళ్ళు వెడల్పు లేకపోవుటచే యీ తుపాను నీటి క్రావికి మా పరిసరాల మొత్తము నీటమునిగి దుర్గంధము వస్తున్నది. పండిన పంట చేతికి రాలేదు సమయానికి వచ్చిన తుపానుకు తోడు యీ మురుగు తోడయి, యిటు ధాన్యం గాని, అటు పశుగ్రాసం గాని లేకుండా పోయినది. గనుక ప్రభుత్వమువారు వెంటనే మురుగు పోవు టన్నెళ్ళు వెడల్పు చేసి, మా గ్రామమును వరద ముంపుకు గురి కాకుండా చూడవలసినది.

గుంటూరు తాలూకాలో మాగాణి ప్రాంతం కొద్దిది కావటము వలన మా గ్రామములో నీట మునిగిన సుమారు 2 వేల యకరముల వరి పైరు విషయము రెవిన్యూ అధికారులు ఇంత వరకు పట్టించుకొనక పోవటం వలన ప్రభుత్వమువారు రైతులకు చేయవలసిన శిస్తు రెమిషను, బ్యాంకు బకాయిల వాయిదాలు, ఇతర ఆర్థిక సహకారము అందదేమోనని భయపడుతున్నారు.

ఎంతో యిబ్బందుల కోర్చి పనిచిల్లల పెళ్ళిళ్లు [illegible] సుమారు 3 వందల ఎకరముల సపోటా, 2 వందల ఎకరముల అరటి, మామిడి, కొబ్బరి, పసుపు తోటలు నష్టపాలయినవి. అందువలన క్రుంగిపోయి వున్న రైతులను పోదార్చి తాలూకా అధికారులు, రాజకీయ నాయకులు సహాయాన్ని అందించ వలసిన సమయ మిది.

కాబట్టి, జిల్లా అధికారులు, ప్రభుత్వాధి నేతలు యీ గ్రామ పరిస్థితిని గమనించి రైతులకు శిస్తు రెమిషను, బకాయిల వాయిదాను, ఎరువు దాన్యాన్ని సౌకర్యాలు, విత్తనాలు, ఎరువులు, ఆర్థికముగాను సహాయము చేసి మా గ్రామమును ఆదుకొనుటకు ముందుకు రావలసినదిగా కోరుచున్నాను. ఇట్లు,

సూర్యదేవర శివరామ ప్రసాద్, డైరెక్టరు,

సాలపాడి ఫ్యాక్టరీ, వల్లభూని

లేఖలు

ఒంగోలులో 6లక్షల ఖర్చుతో రోడ్లనిర్మాణం

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ [illegible] వెల్లడి

ఒంగోలు, డిసెంబరు 2

ఒంగోలు పట్టణంలో రు. 6 లక్షల 15 వేల ఖర్చుతో [illegible] రోడ్ల నిర్మాణం, [illegible] ఒంగోలు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ [illegible] తెలియజేశారు.

[illegible] 10 [illegible] రు. 66 [illegible]

[illegible] 2, 3 [illegible]

[illegible]

14 సంవత్సరాలైనా పెన్షన్ మంజూరుకాని స్థితి

[illegible] 1974 లో రిటైరయిన టీచరు శ్రీ పి. [illegible] కూడా యింతవరకు పెన్షన్ మంజూరు కాలేదు.

[illegible] పెన్షన్ మంజూరు చేయకుండా [illegible] కోరుతున్నారు.

గూడూరు నుండి విజయవాడకు కొత్త ఎక్స్‌ప్రెస్‌కై విజ్ఞప్తి

గూడూరునుండి విజయవాడకు ఉదయం కొత్త ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్ట వలసిందిగా ఒంగోలు రైల్వే ప్రయాణీకుల సంఘం రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేసింది.

గూడూరు, విజయవాడ మధ్య ఉదయం ఎటువంటి ఎక్స్‌ప్రెస్ లేదని అధికారులకు [illegible]

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తుపానుబాధితుల సహాయనిధి

నిన్నటి వరకు వసూళ్ళు	రు. 11,590-75
1-12-77 వసూళ్ళు	
హైదరాబాద్ నుండి	
గిరిజాల్ ఫ్యాక్టరీలు, యూనియన్ ఫెడరేషన్ ద్వారా	64-00
యల్లారెడ్డిగూడ పార్టీ శాఖద్వారా	46-12
శ్రీ జి. రంగనాయకులు, తెనాలి ప్రకాశంజిల్లా	5-00
శ్రీ తియ్యలశెట్టి వెంకటేశ్వర్లు, మార్కాపురం, ప్రకాశంజిల్లా	5-00
శ్రీ మాదల గోపాలరావు, గుంటూరు	100-00
డీలక్స్ ఏజన్సీస్, "	200-00
ఓపవరం రిక్షా వర్కర్సు యూనియన్‌ద్వారా	316-35

ప॥ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, ఇలపర్రు నుండి

శ్రీ సి. బి. సూర్యనారాయణరాజుగారి ద్వారా

శ్రీ దాసుపురెడ్డి వెంకటసత్యనారాయణ	25-00
" వల్లభరాజు సత్తిరాజు	25-00
" " వెంకటపతి రామచంద్రరాజు	25-00
" " సీతారామరాజు	15-00
" " వెంకట నరసింహరాజు	10-00
" " జగన్నాథరాజు	10-00
" " కృష్ణంరాజు	10-00
" " శ్రీరామరాజు	5-00
" " వెంకట సత్యనారాయణరాజు	5-00
" " భరద్వాజరాజు	10-00
" పాతపాటి గోపాలకృష్ణంరాజు	25-00
" వేగిరాజు గంగరాజు	15-00
" అల్లూరి చంద్రరాజు	5-00
" నడింపల్లి సీతారామరాజు	5-00
" పెన్మెత్స సూర్యరాజు	20-00
" " వెంకట సత్యగోపాలరాజు	5-00
" " రామకృష్ణంరాజు	5-00
" " పెద్దిరాజు	5-00
" " సూర్యనారాయణరాజు	10-00
" చేకూరి సత్యనారాయణరాజు	15-00
" " గంగరాజు	15-00
" " రామ్మూర్తిరాజు	10-00
" " అచ్చిరాజు	10-00
" రుద్రరాజు చినగంగరాజు [యువజన సహాయం]	10-00
ఇతరులు	4-00

కడపజిల్లా, పోరుమామిళ్ళ శ్రీ జి. అబ్దుల్‌ఖాదర్,

జి. వ్య. కా. సంఘం, కార్యదర్శి ద్వారా

శ్రీ కట్టమూరి కృష్ణమూర్తి	111-00
" గాజులపల్లి రామిరెడ్డి	10-00
" జి. అబ్దుల్‌ఖాదర్	5-00
" టి. రామిరెడ్డి	5-00
" పి. ఖాదర్‌ఖాన్	5-00
" కె. తిరుపతిరెడ్డి	5-00
" కె. శీతారామయ్య	10-00
" సి. వీరనాగయ్య	5-00
" బల్లి పెంచలయ్య	5-00
" ఎమ్. వి. చెన్నరాయుడు	10-00
" కె. పుల్లారెడ్డి	10-00
" కె. చెన్న కృష్ణారెడ్డి	5-00
" పి. బంగారయ్య	5-00
" పి. షంషీర్‌ఖాన్	5-00
" జి. లక్ష్మిరెడ్డి	5-00
" ఎమ్. వి. కృష్ణయ్య	5-00
" మెంటా నర్సయ్య	5-00
చిల్లర వసూళ్ళు	10-00
" ఆర్. రమ్మినాయుడు, ఏలూరు	20-00
జయప్రద ప్యాన్స్ అసోసియేషన్, అత్తిలి	5-00
డాక్టరు డి. భానుమూర్తి, అత్తిలి	20-00
శ్రీ కె. వీరప్ప - పత్తికొండ, కర్నూలుజిల్లా	11-00
శ్రీ ఎ. అమరనాథరెడ్డి, అనంతపురం	100-00
మొత్తం	**13,003-22**

విజయవాడ బియ్యం వర్తకుల సంఘంవారు	200 కిలోల బియ్యం
ఆంధ్రప్రదేశ్ యువజన సంఘం, హైదరాబాద్ ద్వారా	300 కిలోల బియ్యం
సౌత్‌సెంట్రల్ రైల్వే వర్కర్స్‌యూనియన్	209 కిలోలబియ్యం
గుత్తి	45 " పిండి వగైరా
విజయవాడ మహిళా విభాగం వసూళ్ళు	40 కిలోలు
రాజమండ్రి 18 వ వార్డు పార్టీ శాఖ	50 కిలోలు
మొత్తం	**844 కిలోలు**

మీ విరాళాన్ని వెంటనే పంపించండి

అభివందనాలతో

కన్వీనర్

తుపాను బాధితులకు సహాయపడే దాతలకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తుపాను బాధితుల నిమిత్తం సేకరిస్తున్న నిధికి చెక్కులు, డ్రాఫ్టులు, మనియార్డర్లు దిగువ అడ్రసుకు పంప ప్రార్థన.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి

తుపాను బాధితుల సహాయనిధి

C/o విశాలాంధ్ర, విజయవాడ-4

పొన్నూరు రైలు స్టేషన్ రోడ్డులో కూలిపోయిన పేదల ఇళ్ళు పరిశీలిస్తున్న శ్రీ చంద్ర రాజేశ్వరరావు

వశిష్ఠనది, ఉప్పుటేరుమధ్యవున్న కోస్తాతీరం నర్సాపురం తాలూకాకు విపరీత నష్టం

నేల కొరిగిన పంట పొలాలు; నారుమళ్ళు, యిళ్ళు, కరిగిపోయిన ఉప్పురాసులు, దెబ్బతిన్న రోడ్లు

నర్సాపురం, డిసెంబరు 2

పశ్చిమ గోదావరి జిల్లాకు 19 కిలో మీటర్ల కోస్తా తీరం వున్నది. ఆ కోస్తా తీరం పూర్తిగా నర్సాపురం తాలూకాలోనే వున్నది. తూర్పున వశిష్టనది, పడమర ఉప్పుటేరు ముఖ్యద్వారాల మధ్య ఈ తీర ప్రాంతం వున్నది. మొగల్తూరు సమితికి చెందిన ప్రాంతంలో తుపాను తాకిడికి, అధిక వర్షాలకి పంట పొలాలు, రోడ్లు ఇళ్ళు వృత్తి పరికరాలు తీవ్రంగా నష్టపోయాయి.

నవంబరు 22, 23, తేదీలలో లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ యర్రా నారాయణ స్వామి ఈ ప్రాంతం పర్యటించారు. తుందుర్రు, మచ్చిపురి, కొప్పర్రు, సరిపల్లె, పల్లివరం, సీతారాంపురం, రామన్నపాలెం, తూర్పుతాళ్ళు, కుమ్మరపురుగుపాలెం, పేరుపాలెం, పెదమైనం వాని లంక, ఇంకను బొడ్డిపట్ల పరిసర గ్రామాలు పర్యటించారు.

కోతకు సిద్ధంగా వున్న పంట, కోసి పన మీద వున్నది నూటికి 50 శాతం నష్టపడినదని, ఆకుమళ్ళు నూటికి 70 శాతం నష్టపడ్డాయని విలేకర్లకు వివరించారు. జిల్లా పరిషత్ రోడ్లు, సమితిరోడ్లు గండ్లు పడ్డాయి. మోళ్ళపర్ర, మొగల్తూరు, నర్సాపురం, వేములదీవిమునిసిపాలెం, తూర్పుతాళ్ళు, రోడ్లు, గండ్లు పడ్డాయి. తూర్పుతాళ్ళ, మైనివానిలంక ఒక కిలోమీటరు రోడ్డు మూసుకొట్టి గండ్లుపడ్డాయి. కె.పి. పాలెం పరిషత్ హైస్కూలు రేకులు ఎగిరిపోయాయి. ఉప్పు రాసులు కరిగిపోయాయి. మత్స్యపారిశ్రామికుల వలలు, నావలు నష్టపడ్డాయి. పెంకెలు కూడా పడిపోయాయి. ప్రతి గ్రామంలోను సరివి, సపోటా, కొబ్బరితోటలు నష్టపడ్డాయి. అరటి, చెరకు తోటలు నష్టపడ్డాయి. ఇప్ప కప్పులు ఎగిరిపోయాయి. కొన్ని కూలి పోయాయి.

ప్రభుత్వ సహాయం గురించి అడగ్గా మంత్రివర్గం చర్చించి నిర్ణయిస్తుందని మంత్రి శ్రీ నారాయణస్వామి అన్నారు.

దాళ్వా పూర్తిగా శాంక్షన్ చేయాలని ఎరువుల ధరలు తగ్గింపు చేయాలని పలు గ్రామాల రైతులు మంత్రికి వినతి పత్రాలు అందజేసి కోరారు.

నర్సాపురం మునిసిపాల్టీలో రోడ్లు దాగా దెబ్బ తిన్నాయి.

రు. 2.70 లక్షల ప్రాప్తికి నష్టపోయిన రోడ్ల ఎస్టిమేషన్ మంత్రికి అందజేసి ఆర్థిక సహాయం చేయాలని కోరబడింది.

కమ్యూనిస్టు నాయకుల పర్యటన

జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ మన్యం, రాష్ట్ర రైతు నాయకులు శ్రీ సంపు అప్పారావు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పడాల శ్యామసుందరరావు ఈ ప్రాంతంలో పర్యటించారు.

జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ అంతే రాఘవరావు, సమితి మాజీ ప్రెసిడెంటు చేగొండి సత్యనారాయణమూర్తి సమితి వైస్ ప్రెసిడెంటు దొరయ్య, పాలకొల్లు మాజీ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ చోడిశెట్టి సూర్యారావు, ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టరు శ్రీ సి. కృష్ణారావు, బి.డి.ఒ. తదితర రెవిన్యూ అధికారులు మంత్రి వెంట వున్నారు.

విజయవాడ 17వ వార్డు యువజన సమాఖ్యచే ఆహార పొట్లాలు

విజయవాడ, డిసెంబరు 1

విజయవాడ 17వ వార్డులో 500 కుటుంబాల వారు తుపానుకు విపరీతంగా నష్టపోయారు. ఈ కుటుంబాల వారికి వార్డు యువజన సమాఖ్య వారు గత నెల 26న ఆహార పొట్లాలను అందజేసింది.

వార్డులోని 1200 మంది ప్రజలకు కలరా నిరోధక వాక్సిన్‌లు వేయించారు. 27వ తేదీ యువజన కార్యకర్తలు 50 మంది దాదాపు 200 రోడ్లకు డి. డి. టి, సున్నం కొట్టి పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.

దుగ్గిరాల సహకార భూ తనఖా బ్యాంకు విరాళం

దుగ్గిరాల సహకార భూ తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ వెలగపూడి సత్యనారాయణ [యం. పి.] బ్యాంకు నిధుల నుండి ముఖ్యమంత్రి తుపాను బాధితుల నిధికి వెయ్యి రూపాయలు విరాళం ప్రకటించారు.

ఈ బ్యాంకు సిబ్బంది పది రోజుల వేతనం మొత్తం రు. 2336-60 పైసలు తుపాను బాధితుల నిధికి విరాళంగా యిచ్చారు.

ఆర్. యస్. యస్. సేవల వినియోగానికి ప్రభుత్వ తిరస్కృతిపై ఆరోపణ

తుపానుకు గురయిన ప్రాంతాలలో ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తల సేవలను వినియోగించేందుకు ప్రభుత్వం నిరాకరిస్తోందని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే కార్యకర్తలకు ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యాలు కల్పిస్తే డిసెంబరు మొదటి వారంలోగా మృతదేహాలను తొలగించటం సాధ్యమవుతుందని శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జమాయత్ ఇస్లామీ చే సహాయ శిబిరాలు

జమాయత్ ఇస్లామీ రాష్ట్ర శాఖాధ్యక్షులు మౌలానా హబీబ్ అబ్దుల్లా మొహమ్మద్ నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం కృష్ణా, గుంటూరుజిల్లాలలో తుపానుకు గురయిన ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

అవనిగడ్డ(?), గుంటూరు, విజయవాడ, తెనాలి, మచిలీపట్నంలలో సహాయక శిబిరాలు తెరిచింది.

రామకృష్ణా మిషన్

బెంగుళూరు(?) రామకృష్ణా మిషన్ తుపాను బాధిత సహాయ కేంద్రాన్ని ఈనెల 26న ఏర్పాటు చేశారు. బియ్యాలవారిపాలెంకు చెందిన 120 కుటుంబాలకు రు. 700 విలువగల వస్త్రాలను పంపిణీ చేశారు.

రామకృష్ణా మిషన్‌కు చెందిన మరో బృందం తెనాలి తాలూకాకు వెళ్ళి తుపానుకు గురైన మూడు వందల కుటుంబాలకు నాలుగు క్వింటాళ్ళ బియ్యం, 25 కిలోల పప్పులు, పంచింది. పిల్లలకు దుస్తులు, మిఠాయిలు పంచిపెట్టారు.

కంటింజెంట్ వర్కర్సు యూనియన్

జగ్గయ్యపేట తాలూకా కంటింజెంట్ వర్కర్స్ యూనియన్ సభ్యులంతా ఒకరోజు వేతనాన్ని తుపాను బాధిత సహాయ నిధికి అందజేయాలని నిర్ణయించారు.

గుంటూరులో తుపాను బాధితులకు బియ్యం, వస్త్రాలు పంపిణీ శ్రీ చంద్రశేఖర్ చే

హైదరాబాద్, డిసెంబరు 3

జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ ఇటీవల గుంటూరులోని నల్లచెరువు ప్రాంతంలో తుపానుబాధితులకు బియ్యం, వస్త్రాలు ఉచితంగా పంపిణీ చేశారు.

జనతాపార్టీ నాయకులు శ్రీ సురేంద్ర మోహన్ విజయవాడలోని సి. వి. ఆర్. హైస్కూలులో వున్న తుపాను బాధితులకు 200 రొట్టెలు, 400 వస్త్రాలు పంచి పెట్టారు.

తుపానుకు గురైన ప్రాంతాల్లో ఇళ్ళు తిరిగి నిర్మించుకొనేందుకుగాను పశ్చిమగోదావరి యువజనతా యూనిట్ వెయ్యి తాటి మొద్దులను, ఒక లక్ష తాటియాకులను సేకరించింది. అంతేగాక 2 లారీల నిండా బియ్యాన్ని, ఒక లారీ నిండా దుప్పట్లు, రొట్టెలు, యితర వస్తువులను సేకరించింది.

కూలిపోయిన సీమపందుల షెడ్లు

తుపాను కారణంగా రంకిరెడ్డి(?) పల్లిపాలెం గ్రామ ప్రాంతంలో 16 సీమ పందుల షెడ్లు కూలిపోయాయి. 46 పశువులు, గొర్రెలు మరణించాయి. బాతుల పందులు పూర్తిగా దెబ్బతిన్నవి. వీనుగులను ముసుగుతో ప్రభుత్వ యూనిట్ ప్రాంత రైతులు నాయుగుడుగు సెంటరు(?) వున్నారు. రైతులకు దీర్ఘకాలిక ఋణాలు అందజేయాలని గ్రామ యూత్‌ఫార్మర్స్‌క్లబ్ కార్యదర్శి శ్రీ సి. హెచ్. బాలకృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

సిండికేట్ బ్యాంకుచే రు.1.40 లక్షల విరాళం

మణిపాల్, డిసెంబరు 2

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళరాష్ట్రాల తుపాను బాధితుల సహాయార్థం సిండికేట్ బ్యాంకు రు. 1.40 లక్షల విరాళాన్ని ప్రకటించింది. ఇందులో లక్ష రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు, రు. 30 వేలు తమిళనాడుకు రు. 10 వేలు కేరళకు యివ్వబడుతుంది.

ప్రధానమంత్రి జాతీయ సహాయనిధికి ఈ విరాళం యివ్వబడుతుంది.

మాచర్ల గ్రామ పంచాయతీ

గుంటూరుజిల్లా మాచర్ల గ్రామ పంచాయతీ సిబ్బంది తుపాను బాధితుల నిధికి ఒక రోజు వేతనం రు. 516లు పంపారు.

పచ్చనిచెట్టు, పూరిల్లు మచ్చుకైనా కనిపించని గ్రామాలు నేలరాలిన పొలాలు, మోడినతోటలు; కూలిన వృత్తులు

రేపల్లె తాలూకాలో రు. 50 కోట్లకు పైగా ఆస్తి, పంట విధ్వంసం; సహాయ కార్యక్రమాల్లో అధికార, అనధికార బృందాలు; పెరుగుతున్న ధరలు

(విశాలాంధ్ర విలేకరి)

రేపల్లె, డిసెంబరు 2

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలో వివిధ రూపాల్లో ఆస్తి, పంటల నష్టం రు. 50 కోట్ల పైగా వుంటుందని అంచనా బట్టి తెలిసింది. మొదటి మూడు రోజులు జిల్లా కేంద్రానికి యితర ప్రాంతాలకు ఎలాంటి సంబంధం లేకుండా పోయిన యీ తాలూకాలో వెదికినా పూరిల్లు కనిపించకుండా పోయింది.

రేకులు, పెంకులు, దాబాలుకూడా దెబ్బ తిన్నాయి. పశువులు, మేకలు, పందులు, కోళ్ళు వేలాదిగా మృత్యువాత పడ్డాయి. లక్ష ఎకరాల పైని నాశనమైపోయింది. కోసిన కోతలు మొలకెత్తుతున్నాయి. లంకల్లో అరటి, చెరకు, పసుపు, కూరలు, మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొబ్బరిచెట్లు 20 వేల దాక కూడిపోయాయి. 40 వేల తాటిచెట్లు తలలు విరిగి, పూర్తిగా విరిగి కూలి పోయాయి. పచ్చగా కనిపించే చెట్టే లేకుండాపోయింది. ఇళ్ళలో సామానులు, చేనేత కార్మికుల మగ్గాలు నామ రూపాల్లేకుండా పోయాయి. రైస్‌మిల్లులు, ఉప్పు రెండు పంచదార మిల్లుల కప్పులు పోయాయి.

తాలూకా మొత్తంగా స్తంభించి పడిపోయాయి. భవనాలే కనపడటంలేదు. మత్స్య పారిశ్రామికుల పడవలు గల్లంతై పోయాయి. కల్లుగీత కార్మికుల వృత్తులే దెబ్బతినిపోయి ప్రభుత్వానికి చెల్లించాల్సిన పాటల డబ్బు చెల్లించవలసి వస్తుందేమో! ఎలా? అని భయపడుతున్నారు.

లంక గ్రామాలు గుర్తు తెలియనివిగా మిగిలాయి. ఇతర గ్రామాలుకూడా బాగానే దెబ్బతిన్నాయి. రహదారులు లేవు. లంక గ్రామాల్లో రహదారులు యిప్పట్లోరావేమో, కరెంటులేక మిల్లులు నడవక బియ్యం కొరత విపరీతమైంది.

20వ తేదీనుండి అన్ని రాజకీయ పక్షాలు ముఖ్యంగా కమ్యూనిస్టు, కాంగ్రెస్, జనతా, మార్క్సిస్టు, మార్క్సిస్టు లెనినిస్టు పార్టీలవారు సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు. తహశీల్దారు శ్రీ అంబటి లక్ష్మయ్య నాయుడు 21న అన్ని పక్షాల సమావేశం పిలిచారు. అందులో తాలూకా పర్యటన కొచ్చిన శాసనసభ కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ కూడా పాల్గొన్నారు. 22న సబ్ కలెక్టర్ శ్రీ యస్. పి. నాయుడు సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. అన్ని పక్షాలవారిలో సంప్రదించి వారి తోడ్పాటు కోరారు.

19, 20, 21 తేదీల్లో మాత్రం పట్టణంలో భోజన కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన సౌకర్యాలు కలుగజేశారు. రోటరీ, లయన్స్, యువపల్లి వీవర్స్ సొసైటీలు మూడురోజులు కేంద్రాలు నిర్వహించాయి.

22 నుండి గ్రామాలకు జనాభా నిష్పత్తి ప్రకారం బియ్యం పంచుతున్నారు.

అయితే పట్టణంలో ధరలు మాత్రం విపరీతంగా పెరిగాయి. కిలో నూనె రు. 10 పైగా అమ్ముతున్నారు. అరాచక శక్తులు పట్టణంలో చొరబడుతున్నాయి. వాటి నివారణకు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. వి. సుబ్బయ్య, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ పృథ్వి నారాయణ చౌదరిలు పనిచేస్తున్నారు.

ఇంకా బియ్యం ఉచితంగా అందించాలని, ప్రతి ఇంటికి రు. 500 అవసరమని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

లక్షకుపైగా ఇళ్ళు నాశనమైన తెనాలి తాలూకా: ఐక్య కమిటీలకై కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

తెనాలి తాలూకా మొత్తంమీద వ్యవసాయ కార్మిక, పేదరైతు, యితర చేతి వృత్తుల వారికి చెందిన దాదాపు లక్షకుపైగా యిళ్ళు పూర్తిగా నాశనమై 5 లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

దెబ్బతిన్న ప్రతియింటికీ కనీసం రు.200 లకు తగ్గకుండా వెంటనే పంపిణీ చేయాలని, తుపానుతో దెబ్బతిన్న పేదప్రజలకు కనీసం 10 రోజులకు సరిపడా బియ్యం సరఫరా చేయాలని, తక్షణమే ఐక్య ప్రజా కమిటీలు ఏర్పరచి సహాయ కార్యక్రమాలను చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

తాలూకాలో కోట్లాది రూపాయల విలువ చేసే పంటలు నష్టపడిన రైతాంగాన్ని ఆదుకొనడానికి ప్రభుత్వ శిస్తులు, సెస్సులు, బకాయిలతో సహా రద్దు పరచ వలసిందిగాను, కో-ఆపరేటివ్ మరియు షెడ్యూల్డు బ్యాంకుల వ్యవసాయ ఋణాలను, తక్కావి ఋణాలను 5 సంవత్సరముల కాల పరిమితి ఋణాలుగా మార్చాలనీ, ఎకరానికి వెయ్యి రూపాయలు దీర్ఘ కాలిక ఋణంగా పెట్టుబడి నిచ్చి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవలసిందిగాను డిమాండ్ చేసింది.

దాళ్వాసాగుకు ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు ప్రభుత్వ సబ్సిడీపై రైతులకు వెంటనే సరఫరా చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ దేవాదాయ భూముల కౌలుదార్ల రక్షణకు ఆభూముల కౌళ్ళను వెంటనే రద్దు పర్చవలసిందిగా డిమాండ్ చేసింది.

పడిపోయిన పశువుల శాలలకు, మృతి చెందిన పశువులకు నష్టపరిహారాన్ని ప్రకటించ వలసిందిగాను, తడి ధాన్యపు కొనుగోలుకు వెంటనే ప్రత్యేక కేంద్రాలను గ్రామీణ ప్రాంతాలలో తెరువ వలసిందిగా కోరింది.

తాలూకా మొత్తం మీద ప్రభుత్వంచే నిర్మింపబడి, తుపానులో తీవ్రంగా దెబ్బతిన్న హరిజన, గిరిజనకాలనీల మరమ్మత్తుకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహిస్తూ పునర్నిర్మాణ కార్యక్రమాలను వెంటనే చేపట్ట వలసిందిగా విజ్ఞప్తి చేసింది.

చేతి వృత్తుల వారికి గృహనిర్మాణము నష్టైన చేయి ప్రభుత్వ సాయంతోపాటువృత్తి పరికరముల కొనుగోలుకు, మరమ్మత్తుకు కూడా ప్రభుత్వ సహాయం మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేసింది.

పై సహాయక కార్యక్రమాల నిర్వహణకు అఖిలపక్ష కమిటీలను గ్రామ, తాలూకా స్థాయిల్లో వెంటనే ఏర్పాటు చేయాలని కోరింది.

తుపానులో మృతులైనవారి కుటుంబాలకు సంతాపం ప్రకటిస్తూ, తమ మొత్తం కుటుంబాన్ని కోల్పోయిన పంఢాపురం గ్రామ పార్టీ శాఖసభ్యుడు శ్రీపల్లె(?)పురపు వెంకటేశ్వర్లుకు కార్యవర్గం ప్రగాఢ సానుభూతిని తెలిపింది.

తెనాలి తాలూకాలో సహాయ కార్యక్రమాలు

తెనాలి పట్టణంలోను తదితర గ్రామాల లోను చనిపోయిన వారికి రు.1000 ప్రకారం, పడిపోయిన గృహాలకు స్వంతదారు అయితే రు. 150 చొప్పున, అద్దెకు ఉన్న వారికి అయితే రు. 75 వంతున ఆర్థిక సహాయము చేయుటకు పని ప్రారంభించారు. కుటుంబంలో మృతుల సంఖ్యరీత్యాగాని, మృతుల వయస్సుతో గాని నిమిత్తము లేకుండ ప్రతి చనిపోయిన వ్యక్తికి రు. 1000 వంతున ఇవ్వబడుతుంది.

ఆరోగ్యశాఖ వారిచే పంపబడిన 20 బృందాలు డాక్టరు రణవీర్ ఆధిపత్యంలో అన్ని గ్రామాలలోను కలరా ఇంజక్షనులు చేస్తున్నారు. గత 27వ తేదీనాటికి ఈ తాలూకాలో 62,000 మందికి కలరా ఇంజక్షనులు ఇవ్వబడినవి. రానున్న రెండు దినములలో తాలూకాలోని సుమారు 4.5 లక్షల జనాభాకు కలరా ఇంజక్షనులు ఇవ్వటము పూర్తి రాగలదు.

తెనాలి పట్టణములోను, గ్రామాలలోను, చాకడిపోలు తెరచి రెండురోజులలో వారి దగ్గర ఉన్నన్ని బియ్యం సిద్ధంగా ఉంచవలసినదిగా బియ్యపు వర్తకులందరికీ తెనాలి సబ్ కలెక్టర్ శ్రీ ప్రదీప్‌కుమార్ ఆదేశాలు ఇచ్చారు. ఫుడ్ కార్పొరేషన్ సంస్థవారి వద్దనుండి రాత్రింబవళ్ళు బియ్యము ఎగుమతి చేయుటకు వీలుగా ఏర్పాటు చేయబడింది.

నవంబరు 30వ తేదీ వరకు నిరాశ్రయులైన అందరకు ఉచిత బియ్యపు సరఫరాచేయబడుతుందని, అటుపిమ్మట తాలూకాలోని వారందరికీ బియ్యము చౌక డిపోలద్వారా లభ్యము అగుటకు ఏర్పాట్లు చేయబడ్డాయని శ్రీ ప్రదీప్ కుమార్ తెలియజేశారు.

అన్ని తరహాలవారు చేయుచున్న పనిని సమన్వయం చేసేందుకు ప్రతిరోజు సాయంత్రము 7 గంటలకు సబ్‌కలెక్టర్ కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేయబడింది.

విపరీతంగా పశునష్టం

తుపానువలన, తెనాలి, రేపల్లె, బాపట్ల, పొన్నూరు తాలూకాలలో సంభవించిన పశువుల నష్టము విపరీతంగా వుంది.

ఆవులు, గేదెలు, (పెద్దవి) 3,750, ఆవులు, గేదెలు (దూడలు) 2,250, గొర్రెలు, మేకలు 4,500, పందులు 520, కోళ్ళు 15000, బాతులు 2,100 మృత్యువాత పడ్డాయి.

పశు సంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి గ్రామమునకు వచ్చి యీ వివరాలు సేకరించి పరిస్థితులను తెలుసుకొంటున్నారు. కొన్ని, కొన్ని గ్రామములలో ముఖ్యంగా దిండి, అడవుల దీవి, పర్తిరా(?), రేపల్లె తాలూకా గ్రామములలో పశువుల నష్టము చాలా అధికం. నల్లెకు 10 మైళ్ళ దూరంలోని యితర గ్రామాల నుండి పశువులను మేతకు అచటకు తెచ్చి అచటనే నెలల తరబడి ఉండి, డిసెంబరునెలలో తిరిగి తీసుకువెళతారు. అచట వాటికి చెట్లుతప్ప రక్షణ వేరే ఏమియు లేదు. అచట రెండువేలకు పైగా పశువులు చనిపోయినవి.

తరువాత ఎక్కువ నష్టము పొన్నూరు, బాపట్ల మధ్యగల బాపట్ల, అప్పికట్ల, యింటేరు, చింతలపూడి, పొన్నూరు పరిసర గ్రామములలో ప్రతి గ్రామమునకు 50 నుండి 150 వరకు చనిపోయాయి. ఒక్క అప్పికట్ల గ్రామంలో 150 పశువులు చనిపోయాయి.

ఈ పశునష్టమేగాక దెబ్బలు తగిలి వాచ్చు నరుములు విరిగిన పశువులు వేలసంఖ్యలో వున్నాయి. వీటి వైద్యానికై జిల్లా కలెక్టరు మొదటిదఫా రు. 50,000 ఇచ్చారు. వాటికి పశుసంవర్ధకశాఖ సిబ్బంది రాత్రింబవళ్ళు తిరిగి చికిత్స చేస్తున్నారు.

ఈ ప్రాంతాలన్నిటికీ రీజినల్ జాయింట్ డైరెక్టర్లు, నెల్లూరు, హైదరాబాద్, డిప్యూటీ డైరెక్టర్ గుంటూరు వారు తిరిగి అవసరమయిన ఏర్పాట్లు చేస్తున్నారు.

తెనాలి తాలూకా మృతుల సంఖ్య 148

19వ తేదీన సంభవించిన ఉప్పెనవల్ల తెనాలి తాలూకాలో మరణించిన వారిసంఖ్య 148 కి పెరిగింది. గ్రామాలలోను తెనాలి పట్టణంలోను నిరాశ్రయులైన వారికి కుటుంబానికి 2 కిలోల వంతున బియ్యము, 2లీటర్ల కిరసనాయిలు సరఫరా చేయబడ్డాయి. తాలూకా అన్ని గ్రామాలలోను చౌకడిపోలు ప్రారంభించుటకు ఏర్పాట్లు జరుగుచున్నాయి. తెనాలి పట్టణంలో 43 చౌక డిపోలు ప్రారంభింపబడ్డాయి. ప్రత్యేక రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ యమ్. మల్లికార్జున రావు(?) పర్యవేక్షణలో సహాయ కార్యక్రమాలు అమలు జరుగుచున్నాయి.

విస్సన్నపేట సమితిలో నష్టాలు

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలోని విస్సన్నపేట తుపానువల్ల సమితిలో అనేక గృహాలు, పాకలు 2903 పడిపోయాయి. నష్టంఅంచనా రు. 7,05,120 లు.

ఎడ్లు 10, ఆవులు 19, దూడలు 6, దున్నలు 16, గేదెలు 32, గొర్రెలు 31, మేకలు 18, పందులు 5, పిట్టల్లు నష్టం రు. 45770 లు. మరియు చేతివృత్తులు చేసే వారికి నష్టం రు. 960 లు. అని తెలిసింది. ఇంకా గ్రామములో మామిడి తోటలు, తాటిచెట్లు పడిపోయి దెబ్బతినుట వల్ల, ఇంకా అనేకమైన ఇతర పంటలు పాడయిపోవటం వల్ల ఎంతనష్టము వచ్చినదో అని అంచనా వేయుచున్నారు. వారి సిబ్బంది యావత్తు వివిధ గ్రామములు తిరిగింది అంచనా తయారు చేయుచున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో సహాయక కార్యక్రమాలకు కమిషనర్

న్యూఢిల్లీ, డిసెంబరు 2

ఆంధ్రప్రదేశ్‌లో సహాయక కార్యక్రమాలకు ఒక కమిషనర్‌ను నియమించారని ఆయన నేడు బాధ్యతలను స్వీకరిస్తారని లోక్‌సభలో నిన్న ప్రధాని శ్రీ మొరార్జీ చెప్పారు. సహాయకకార్యక్రమాలు సక్రమంగాజరగాలని, కొంతమందిఅధికారులుదుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని వాటిని రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్ళానని చెప్పారు.

తుపానువల్ల కలిగిన నష్టాన్ని పూడ్చేందుకు మనం సాధ్యమయినంత చేయాలి. ప్రజలకు పునరావాసం కల్పించడానికి కేంద్రం, రాష్ట్రం సంయుక్తంగా కృషి చేయాలని ప్రధాని అన్నారు.

వ్యవసాయ ఉపకరణాల కొనుగోలుకు సహాయం చేయడానికి కేంద్రం యిప్పటికే ఆంధ్రప్రదేశ్, తమిళనాడులకు స్వల్పవ్యవధి ఋణాలు మంజూరు చేసింది. ఇందులో మొదటి వాయిదాగా ఆంధ్రకు రు. 3 కోట్లు తమిళనాడుకు రు. 2 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అని ఆయనచెప్పారు.

తమిళనాడుకు బియ్యం

తమిళనాడుకు డిసెంబర్ నెలకు మామూలుగా ఇవ్వబడంచేసే 40 వేలటన్నుల బియ్యం కాక అదనంగా మరో 50 వేల టన్నులు తక్షణం విడుదల చేయాలని భారత ఆహార సంస్థకు ఆదేశాలివ్వడం జరిగిందని వ్యవసాయ మంత్రి శ్రీ బర్నాలా చెప్పారు. కేరళకు 1000 టన్నుల గోధుమలను విడుదల చేయాలనికూడా ఆదేశాలిచ్చామన్నారు.

కేంద్రానికి అందిన తాజా సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 8327 మంది, తమిళనాడులో 511 మంది, మరణించారని శ్రీ బర్నాలా చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మరో మూడువేలమంది, తమిళనాడులో మరో 165 మంది కనిపించడంలేదని కేంద్రానికి సమాచారం అందిందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2 లక్షల పశువులు తమిళనాడులో 27 వేల పశువులు మరణించాయని ఆయన చెప్పారు. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ 8.32 లక్షల ఇళ్ళు తమిళనాడులో 3.8 లక్షలు ఇళ్ళు దెబ్బతిన్నాయని, కేరళలో 8 వేల ఇళ్ళు ధ్వంసమయ్యాయని చెప్పారు.

మచిలీపట్నంలో తుపాను హెచ్చరిక రాడార్‌ను నెలకొల్పాలన్న శ్రీ కిషోర్ చంద్రదేవ్ (రాం) సూచనను పరిశీలించేందుకు మంత్రి అంగీకరించారు.

కృష్ణా, గుంటూరు జిల్లాలలో తుపాను బాధిత ప్రాంతాలలో పర్యటించి వచ్చిన కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సి.కె.చంద్రప్పన్ ప్రసంగిస్తూ ఆ ప్రాంతంలో జరిగిన ప్రాణ, ఆస్తి, నష్టాన్ని వివరించారు. ఇంకా వేల సంఖ్యలో పశువుల కళేబరాలు మానవ మృతదేహాలు అలాగే పడివున్నాయన్నారు. నిర్వాసితులైన వారందరికీ పునరావాసం కల్పించేందుకు ఒక బృహత్తర పథకాన్ని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

పంచాయతీరాజ్ సంస్థల పునర్వ్యవస్థీకరణకు చర్యలు

ప్రధాన మంత్రికి సమర్పించిన "ఏకాభిప్రాయ" ప్రకటనలో పలువురు రాజకీయ నాయకుల సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

ప్రజాస్వామ్యం, పురోభివృద్ధి పోషణకు ఒక న్యాయమైన సాధనంగా పంచాయతీరాజ్ సంస్థలను ఉపయోగించేందుకు వాటిని పునర్వ్యవస్థీకరించి, పునరుజ్జీవం చేయటంతోపాటు రాజ్యాంగ హోదాను కల్పించాలని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయికి సమర్పించిన "ఏకాభిప్రాయ" మెమొరాండంలో కోరటం జరిగింది.

ఈ మెమొరాండంపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పార్లమెంటు సభ్యులు, రాజ్యాంగ నిపుణులు, ఉన్నతాధికారులు సంతకాలు చేశారు.

ఈ "ఏకాభిప్రాయ" మెమొరాండాన్ని నిన్న ప్రముఖ న్యాయశాస్త్రవేత్త శ్రీ యల్. యం. సింఘ్వీ పత్రికలకు విడుదల చేశారు.

రెండు దశాబ్దాలక్రితం పంచాయతీరాజ్ ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు యీ సంస్థలకివ్వదలచుకొన్న అధికారం, వనరులు, నిధులతో అవి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులుగా వుంటాయని భావించటం జరిగింది. అయితే ఈ ఆశలు యింకా నెరవేరలేదని వున్నది. ఈ సంస్థల పట్ల ఉదాసీనత, నిధుల లేమి, క్రమంగా ఎన్నికలు జరగకపోవటంతో పెద్ద ఎదురుదెబ్బ తీయటం జరిగింది. పైగా అధికార, రాజకీయ స్థాయిలో యీ సంస్థల అధికారాన్ని హరించివేయటానికి తాపత్రయం పెరిగింది." అని మెమొరాండంలో తెలిపారు.

పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించేందుకు రూపొందించిన ముసాయిదా బిల్లును మెమొరాండంతో జత పరిచారు. ఈ ముసాయిదా బిల్లులో పంచాయతీరాజ్ సంస్థలకు కల్పించవలసిన అధికారాలపైన, ఎన్నికలు, జరిపించటం పైన కొన్ని నిబంధనలను పొందుపరిచారు.

ఈ ఏకాభిప్రాయ ప్రకటనపై మాజీ కేంద్రమంత్రి శ్రీ యస్. కె. డే, శ్రీ యస్. యం. జోషి, రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ రామనివాస్‌మిర్ధా, శ్రీమతి మృణాల్‌గోరే, రానడే, డాక్టర్ జె. యస్. ఘోష్లా(?), నానాజీ దేశ్‌ముఖ్, విజయసింగ్‌నహార్, ఇందూబాయి పటేల్, సురేంద్రమోహన్, మధులిమాయే, ఎనా నెవియన్(?), ఎ. ఓ. రావ్, ఆర్. కె. హెగ్డే, టి. విశ్వనాథన్, ఎం. ఎ. వర్గీస్ తదితరులు వున్నారు.

మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్ మెమొరాండం, ముసాయిదా బిల్లుల లక్ష్యంతో ఏకీభవిస్తూనే మెమొరాండం పట్ల జాంబవన్ల(?) నిర్దిష్టమైన అంగీకారాన్ని తెలియ చేయలేదు.

ఆంధ్ర తుపాను బాధితులకు ఒకరోజు వేతనం వసూలు

ఎ.ఐ.టి.యు.సి. బెంగుళూరు జిల్లా కమిటీ నిర్ణయం

బెంగుళూరు, డిసెంబరు 2

గత నెల 27న ఇక్కడ జరిగిన సమావేశంలో ఎ. ఐ. టి. యు. సి. బెంగుళూరు జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధింపబడిన 102 యూనియన్లకు చెందిన 450 మంది ప్రతినిధులు హాజరైన ప్రథమ మహాసభలో కమిటీని ఏర్పాటు చేశారు.

కమ్యూనిస్టు శాసన సభ్యులు, ఎ. ఐ. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. కృష్ణన్ మహాసభను ప్రారంభించారు. కర్నాటక కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ శ్రీనివాసరావు ఎ. ఐ. టి. యు. సి. పతాకను ఆవిష్కరించారు. ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలపై సమావేశం వివరమైన నివేదికను ఆమోదించింది. శ్రీ అనంత సుబ్బారావు నివేదికను ప్రవేశపెట్టారు.

ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ యూనియన్ల సభ్యులనుండి ఒకరోజు వేతనాన్ని ఆంధ్ర తుపాను బాధితుల సహాయార్థం వసూలు చేయాలని, దీనితోపాటు ప్రజలనుండి విరాళాలను వసూలు చేయాలని నిర్ణయించింది.

ఎం.ఇ.ఐ. కె.ఎస్.ఆర్.టి.సి, హెచ్.ఎం.టి. పరిశ్రమలలో వేగ సాధింపు, ఒత్తిడి, గూండాయిజానికి వ్యతిరేకంగా డిసెంబరు 17న బెంగుళూరులో సార్వత్రిక సమ్మె నిర్వహించాలని నిర్ణయించింది.

ధరల పెరుగుదలకు, హరిజనులపై అత్యాచారాలకు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన పిలుపు మేరకు 1977 జనవరి 9 నుండి 17 వరకు జరిగే జాతీయ సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొనాలని నిర్ణయించింది.

ధరల పెరుగుదలను, మీసా కొనసాగింపు నక్సలైట్లను, డిటెయిన్ చేయడం, కార్మిక వివాదాలలో పోలీసులజోక్యాన్ని నిరసించింది.

51 మంది సభ్యులతో ఏర్పాటు చేయబడిన కమిటీకి అధ్యక్షులుగా శ్రీ సి. మునిరత్నం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బాపు హుట్యా(?), కోశాధికారిగా శ్రీ కేశవరావులను ఎన్నుకున్నారు.

మహాసభ అనంతరం వేలాది మంది కార్మికులతో ప్రదర్శన, బహిరంగ సభ జరిగాయి.

ఖర్గపూర్ ఆంధ్రుల ఆత్రుత! నిధి సేకరణకు చేయూత

ఖర్గపూర్, డిసెంబరు 2

ఇటీవల ఆంధ్రలోని తుపాను దురంతం విని ఖర్గపూర్‌లోని ఆంధ్రులు భయభ్రాంతులయ్యారు. దిన పత్రికలలోని విశేషాలు తెలుసుకోవాలనే ఆసక్తితో, ఆందోళనా పూరితులై పెద్ద సంఖ్యలో ప్రజలు పేపర్లకోసం ఉదయం గంటల తరబడి నిరీక్షిస్తూ పేపర్లు దొరక్క నిరాశతో క్రుంగిపోయారు.

ఆంధ్రలో ప్రకృతి చేసిన కరాళనృత్యాన్ని, యమ తాండవాన్ని ప్రజలందరికీ తెలియచేసే ద్వారా తుపాను బాధితుల సహాయ కార్యక్రమాలపట్ల కార్మికులు ఉద్యమించేట్లు చేయడం కోసం విశాలాంధ్ర, యితర పత్రికల ఏజెంటు దిన పత్రికలలో వచ్చిన దృశ్యాల్ని తడికల మీద అంటించి సిటీ బజారులో ప్రదర్శించి నిధి వసూళ్ళ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఇంకా పలు ప్రాంతాలలో తుపాను బాధితుల నిధికి విరాళాలు సేకరించే కార్యక్రమానికి నడుం బిగించారు. ఇక్కడి ప్రవాసాంధ్ర సభ్య కళాపరిషత్తువారు నవంబరు 27, 28 తేదీలలో ఏర్పాటు చేసిన సినీ నేపథ్య గాయకుడు శ్రీ జి. ఆనంద్ (మద్రాసు) స్వరమాధురి కార్యక్రమం ద్వారా వసూలైన దానిలో మిగిలింది నిధికి సమర్పిస్తారని తెలుస్తోంది. ఆంధ్ర యువజన సంఘం వారు కూడా విరాళాలు సేకరిస్తున్నారు.

సుజాతారావు బదిలీ రద్దు

బాపట్ల తాలూకా ఆఫీసు ముందు ధర్నా ఫలితం

బాపట్ల, డిసెంబరు 2

బాపట్లలో తుపాను బాధితుల సహాయ కార్యక్రమాలకు స్పెషల్ ఆఫీసరుగా వున్న కుమారి కె. సుజాతారావును బదిలీ చేసినట్టు వార్త అందగానే ప్రజలు నిన్న ఉదయం బాపట్ల తాలూకా ఎదుట ధర్నా ప్రారంభించారు.

బదిలీ ఉత్తర్వు రద్దు అయినట్టు సమాచారం అందిన తరువాత మధ్యాహ్నం రెండు గంటలకు ధర్నా ఉపసంహరించుకున్నారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి ప్రకటన

కుమారి సుజాతారావును సహాయక కార్యక్రమాలు నిర్వహించేందుకు కనీసం నెల రోజుల పాటైనా యిక్కడ వుంచాలని బాపట్ల తాలూకా కమ్యూనిస్టు సమితి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. (వి.వి.)

తుపాను బాధితులకు సహాయం

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

వరసగా రెండవ సంవత్సరం రాష్ట్రంలోని కొన్ని భాగాలు తుపాను బీభత్సానికి గురి అయ్యాయి. తత్ఫలితంగా సంభవించిన అపారమైన ప్రాణ నష్టం, ఆస్తినష్టం వూహించలేనిది. బాధితులకు, ప్రాణాలు కోల్పోయిన వారి సన్నిహిత బంధువులకు మన ప్రగాఢ సానుభూతి ఎప్పుడూ ఉంటుంది. ఈ తుపానువల్ల మున్నెన్నడూ కనీవిని ఎరుగని విధంగా ప్రాణ నష్టం కలిగింది. గత సంవత్సరం ఇలాంటి విపరీత విపత్కర పరిస్థితి ఏర్పడినప్పుడు నేను చేసిన విజ్ఞప్తికి వ్యక్తులు, వ్యవస్థల నుంచి గణనీయమైన చేయూత లభించింది. ఈ సంవత్సరం సంభవించిన తుపాను బీభత్సాన్ని ఎదుర్కోడానికి గతంలో లాగే విరివిగా విరాళాలు అందజేయవలసిందిగా ప్రతి ఒక్కరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

బాధితులకు సహాయం అందజేయడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలన్నీ తీసుకుంటున్నప్పటికీ, దానికి తోడుగా తమ సహాయ సహకారాలను కూడా అందజేయాలని వ్యక్తులందరికీ, సంఘాలు, సంస్థలు, అనధికార సంస్థలతో సహా వ్యవస్థలన్నిటికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మానవతా కార్యానికి వీలుగా నా విజ్ఞప్తికి మంచి ఫలితం లభిస్తుందని నా ప్రగాఢ విశ్వాసం.

విరాళాలన్నిటినీ ప్రభుత్వ కార్యదర్శి, రెవిన్యూ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదుకు పంపాలి. చెక్కులను ముఖ్యమంత్రి పేర ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపాలి. విరాళాలుగా పంపే దుప్పట్లు, దుస్తులు, ఇతర వస్తువులు ప్రభుత్వ రెవిన్యూ శాఖ కార్యదర్శికి గానీ, నేరుగా జిల్లా కలెక్టరుకు గానీ పంపవచ్చు.

జలగం వెంగళరావు,
ముఖ్యమంత్రి.

ఆర్. సి. నెం. హెచ్. 3.8390/77 తేది 23-11-1977

మండల అటవీ శాఖాధికారి కార్యాలయము, ఖమ్మం

వేలము ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియ చేయునది ఏమనగా, ఖమ్మము డివిజన్ యొక్క నరకబడిన వస్తు వెదురుగాలు (మేదరి పనికి ఉపయోగపడు) బహిరంగ ప్రభుత్వ వేలము వేయబడును. కావలసిన వారు ఖమ్మం డి. ఎఫ్. ఓ. గారి వద్ద నుండి వివరములు తెలుసుకొనవచ్చును.

తారీఖు	వేలము జరుగు	వివరములు		
సమయము	గ్రామము	వాసములు	కర్రలు	ముళ్లెం
5-12-77 ఉదయం 10 గంటలకు ప్రభుత్వ	కల్లూరు			
రోశాపం B.C.N. II		70,000 గడలు	8000	2000 గడలు
నూరారం B C N. II		50,000 గడలు	3000	—
లింగగూడెం B C.N. II		20,000 గడలు	4000	10,000 గడలు

మండల అటవీ శాఖాధికారి,
ఖమ్మం.

DIPR 1100/77

మంత్రివర్గానికి ప్రమాదం లేదని కాంగ్రెస్ అధిష్టానవర్గ అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 1

కొందరు మంత్రులు రాజీనామా చేసినప్పటికీ ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గానికి ప్రమాదం ఏమీ లేదని కాంగ్రెస్ అధిష్టానవర్గం అభిప్రాయపడింది.

రాష్ట్రంలోని కాంగ్రెస్‌పార్టీ యథాతథంగా వుందనీ మంత్రి వర్గం పటిష్టంగా వుందని పార్టీ వర్గాలు తెలియజేస్తున్నాయి.

తన మంత్రి వర్గంలో ఏర్పడిన తాజా పరిణామాలను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి, ఫోన్ ద్వారా తెలియజేసినట్లు చెప్పబడుతున్నది.

ఈ రాజీనామాల వెనుక "లోతైన దురుద్దేశం" వుందని అధిష్టానవర్గం భావిస్తున్నది. రాజీనామాలు సమర్పించేముందు అధిష్టానవర్గం అనుమతినివారు పొందలేదు. రాజీనామా చేసినవారిలో కొందరు జనతాపార్టీలోనూ లేదా శ్రీమతి ఇందిరాగాంధీ తోడ్పాటుదారులు ఏర్పాటుచేసే ప్రాంతీయ పార్టీలోనూ చేరినా తాము ఆశ్చర్యపడబోమని పార్టీ వర్గాలవారు తెలియ చేశారు. శ్రీమతి గాంధీ తోడ్పాటుదారులకు ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కార్యవర్గంలో స్థానం లభించలేదనే వాదనను ఈ వర్గాలు ఖండించాయి. ఆమె తోడ్పాటుదారులెవరో, కానివారెవరో యిప్పుడే చెప్పటం చాలా కష్టమని ఈ వర్గాలు తెలిపాయి.

కర్నాటక వ్యవహారాలు

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పాటిల్ వర్గాలమధ్య రాజీ కుదర్చడం పట్ల అధిష్టానవర్గం శ్రద్ధ కనబరుస్తున్నది. ఇందుకు నియమించబడిన శ్రీయుతులు సి. ఎం. స్టీఫెన్, చంద్రజిత్ యాదవ్‌లు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలను పరిశీలించి సూచనలు చేస్తారని తెలియ వచ్చింది. వీరు రేపు బెంగుళూరు బయలుదేర నున్నారు.

నిర్వహిస్తారు.

రెండునిమిషాల మౌనం

తుపానులో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించే నిమిత్తం డిసెంబరు 3 వ తేదీన ఉదయం 11 గంటలకు రెండు నిమిషాలపాటు మౌనం పాటించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు విడుదల చేసిన అధికారప్రకటనలో వుంది.

బీహార్ ఉపఎన్నికల్లో 38 మంది పోటీ

పాట్నా, డిసెంబరు 1

బీహార్‌లోని మూడు నియోజకవర్గాలనుండి జరుగుతున్న ఉపఎన్నికలలో 38 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ముగిసేనాటికి 18 మంది తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. ఉప ఎన్నికలు డిసెంబర్ 18న జరుగుతాయి.

ముఖ్యమంత్రి శ్రీ కర్పూరిఠాకూర్ పోటీ చేస్తున్న ఫుల్‌పారాస్ నియోజకవర్గంలో 8 మందిపోటీచేస్తున్నారు. నిర్సాని యోజక వర్గంలో 21 మంది, బార్హాలో 8 మంది పోటీ చేస్తున్నారు.

ఉప్పు పరిశ్రమకు కేంద్ర సాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

ఇటీవలి తుపానులో బాగా దెబ్బతిన్న ఉప్పు పరిశ్రమను ఆదుకొనేందుకు కేంద్రం సాధ్యమైనంతా చేస్తుందని తమిళనాడుకు చెందిన కమ్యూనిస్టు పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎస్. జి. మురుగయన్‌కు పరిశ్రమల మంత్రి జార్జి ఫెర్నాండెజ్ హామీ యిచ్చారు.

తంజావూరు జిల్లాలో ముఖ్యంగా వెదరణ్యం ప్రాంతంలో ఉప్పెనవల్ల సుమారు లక్ష టన్నుల ఉప్పు కొట్టుకుపోయిందని శ్రీ మురుగయన్ చెప్పారు.

సుమారు రు. 1 కోటి నష్టం జరిగిందని 20 వేలమంది ఉద్యోగులు, వారి కుటుంబాలు ప్రస్తుతం ఆకలిబాధలకు గురయ్యేలా వున్నారని కేంద్రం పెద్దఎత్తున సబ్సిడీ రుణాలు ఇచ్చి ఈ ఉప్పుపరిశ్రమను ఆదుకోవాలని శ్రీ మురుగయన్ డిమాండ్ చేశారు.

గుంటూరు మున్సిపల్ ఆఫీసువద్ద కలరా నిరోధక ఇంజక్షన్‌ల నిస్తున్న దృశ్యం.

ఆర్. టి. సి. నుండి అదనపు సాయం

శ్రీ ఎ. రాములు విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబరు 1

తుపాను బాధితులైన ఆర్. టి. సి. ఉద్యోగులకు ఇప్పటివరకూ ప్రకటించిన సాయం కాక అదనపు సాయ మివ్వాలని ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యదర్శి శ్రీ ఎ. రాములు కోరారు.

గుంటూరు, కృష్ణాజిల్లాలలో తుపాను బాధిత ఉద్యోగుల కుటుంబాలను గతనెల 28, 29 తేదీల్లో పరామర్శించినపుడు అదనపు సాయానికి కృషిచేయగలనని ఆయన తెలిపారు.

గుంటూరు నల్లచెరువు ఆర్. టి. సి. కాలనీలో బాధితుల కుటుంబాలను సందర్శించారు. పొన్నూరు మెకానిక్ జ్ఞానేశ్వరరావు, అతని భార్య మరణించగా చికిత్స పొందుతున్న వారి కుమారుణ్ణి ఆస్పత్రిలో పరామర్శించారు. మందులు సక్రమంగా అందే ఏర్పాటు చేశారు. భార్య యిద్దరు కుమారులను కోల్పోయిన కార్మికుడు ఓంకార్‌ను ఓదార్చారు. రేపల్లెలో కుటుంబ సభ్యులను కోల్పోయిన అనంతరావు లాజరస్‌లను కలుసుకున్నారు.

ఎంతో నష్టానికి గురైన, కుటుంబ సభ్యులను కోల్పోయినప్పటికీ అత్యవసర సర్వీసుల పునరుద్ధరణకు దీక్షతో కృషి చేసిన ఆర్. టి. సి. కార్మికులను అభినందించారు. గుంటూరు, పొన్నూరు, బందరు ప్రాంతాలలో తక్కువ రేట్లకు బియ్యం, కిరోసిన్ సరఫరా ఏర్పాట్లు చేసిన కమిటీలను ప్రశంసించారు. బందరులో యూనియన్ విభేదాలు విస్మరించి ఐక్యంగా పనిచేసిన కార్యకర్తలను అభినందించారు.

తెనాలి గ్యారేజి బస్‌స్టాండ్‌లోని కార్మికులకు జరిగిన నష్టాలను తెలుసుకున్నారు. పర్యటనలో శ్రీరాములువెంట కేంద్ర యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ జి. ఎం. ఎన్. వి. ప్రసాదరావు, శ్రీ సూర్యనారాయణ, బ్రాంచి నాయకులు శ్రీ ఇస్మాయిల్, శ్రీ జేమ్స్, శ్రీ విగ్రహాల రామారావు పాల్గొన్నారు.

విజయవాడ రీజియనల్ వర్క్‌షాప్ గోడ కూలి [illegible] కోల్పోయిన పెయింటర్ శ్రీ డి. ఎల్. నరసింహారావును పరామర్శించారు. వర్క్‌షాప్ షెడ్‌ల పునరుద్ధరణను పరిశీలించారు. టైర్ షాప్‌లో 50 మంది ఆప్తులు బంధువులను కోల్పోయిన శ్రీ నాగేశ్వరరావు హృదయవిదారక గాథను విన్నారు.

బందరులో ఆప్తులను కోల్పోయిన కార్మికులతో రెండుగంటలు గడిపారు.

ఈ పర్యటనలో కృష్ణాబ్రాంచి కార్యదర్శి శ్రీ బి. రామారావు, కార్యవర్గ సభ్యులు శ్రీ బత్తుల వెంకటేశ్వరరావు, స్టోర్స్, వర్క్‌షాప్, టైర్‌షాప్, డిపో కమిటీసభ్యులు పాల్గొన్నారు.

సమాచార్ రద్దు నిర్ణయంపై లోక్‌సభలో నిశిత విమర్శ

కాంగ్రెస్, కమ్యూనిస్టు సభ్యులచే

న్యూఢిల్లీ, డిసెంబరు 1

సమాచార్‌ను రద్దుచేసి అత్యవసర పరిస్థితి ప్రకటించక ముందున్న నాలుగు వార్తాసంస్థలను పునరుద్ధరించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నేడు లోక్‌సభలో కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల సభ్యులు నిశితంగా విమర్శించారు.

ఈ చర్యవల్ల ఆ నాలుగు వార్తాసంస్థలు మరింత అస్థిరత్వానికి గురౌతాయని, ఫలితంగా ప్రభుత్వ అజమాయిషీ, పెత్తనానికి లోనవుతాయని వారు హెచ్చరించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీమతి పార్వతీకృష్ణన్ మాట్లాడుతూ ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు వార్తా సంస్థలను స్వయం ప్రతిపత్తిగల కార్పొరేషన్లుగా చేసేందుకు ఒక పథకాన్ని రూపొందించేంతవరకు సమాచార్‌ను తగిన విధంగా పునర్వ్యవస్థీకరించి, ఉద్యోగులచే నడుపబడేలా చేయవచ్చునని సూచించారు.

వార్తా పత్రికలు తమ స్థూల ఆదాయం నుండి కొంత శాతాన్ని వార్తా సంస్థలకు చందాగా చెల్లించాలని శ్రీమతి పార్వతీ కృష్ణన్ సూచించారు.

సమాచార్‌ను విడగొట్టడంపై సమాచార శాఖమంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ చేసిన ప్రకటనపై నేడు చర్చను తిరిగి ప్రారంభిస్తూ పత్రికా స్వేచ్ఛను పునరుద్ధరించే ప్రయత్నంలో ప్రభుత్వం వార్తా సంస్థలను సుత్త పత్రికల దయా దాక్షిణ్యాలకు వదిలి పెడుతోందని శ్రీమతి కృష్ణన్ విమర్శించారు.

దేశంలో ప్రచార సాధనాలకుసంబంధించిన వారి అభిప్రాయాలకు భిన్నంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నదని ఆమె అన్నారు.

సమాచార్ ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించి అన్ని వార్తాసంస్థల వనరులన్నింటిని ప్రోగు చేసినప్పటికీ పరిస్థితి యిలావుంటే సమాచార్‌ను రద్దుచేసి యథాపూర్వస్థితిని పునరుద్ధరించడంవల్ల నాలుగు వార్తాసంస్థలకు ప్రభుత్వం మరింత ఎక్కువగా డబ్బును గుప్పించాల్సి వస్తుంది అని శ్రీమతి పార్వతీకృష్ణన్ అన్నారు. దీనివల్ల వార్తాసంస్థలపై ప్రభుత్వ పెత్తనం పెరుగుతుంది. ఇదేనా మీరు కోరుకునే పత్రికాస్వేచ్ఛ? అని ఆమె ప్రశ్నించారు.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ సౌగత్ రాయ్ ప్రసంగిస్తూ సమాచార్ ఏర్పాటు "ఒక మంచి పని — కాని అది చెడ్డ సమయంలో చెడ్డ వ్యక్తిచే చేయబడింది" అన్నారు.

వార్తా సంస్థలపై కులదీప్ నాయర్ కమిటీ మెజారిటీనివేదికనుప్రభుత్వంవిస్మరించిందని, సమాచార్‌లోవిలీనమైన నాలుగు వార్తాసంస్థలు తమ పాత వ్యవస్థను పునరుద్ధరించమని ప్రభుత్వాన్ని కోరలేదని అన్నారు.

సమాచార్‌ను విడగొట్టాలన్న నిర్ణయాన్ని ప్రముఖ జర్నలిస్టులు ఎంతో మంది వ్యతిరేకించారని, అందులో అత్యవసరపరిస్థితిలో బాధలకు గురైన వారుకూడా వున్నారని శ్రీ రాయ్ చెప్పారు.

వార్తా సంస్థకు ముఖ్యమైనది సుస్థిరత. ఇది పత్రికా స్వేచ్ఛకు అత్యవసరం. పాత నాలుగు వార్తా సంస్థల పునస్థాపన ఈ సుస్థిరతకు దోహదం చేయదు అని ఆయన అన్నారు.

"దీనిని ఒక పార్టీ సమస్యగా చేయకండి. ప్రపంచానికి ఒక జాతీయ వార్తా సంస్థవుంది. మనకు కూడా ఒక జాతీయ వార్తా సంస్థను ఉండనివ్వండి" అని శ్రీ సౌగత్ రాయ్ చెప్పారు.

అద్వాని సమాధానం

సమాచార్‌ను రద్దు చేయడం మినహా ప్రభుత్వానికి మరో మార్గం లేదని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ ఎల్. కె. అద్వాని నేడు లోక్‌సభలో చెప్పారు.

సమాచార్‌ను విడగొట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపై సభలో అయిదు గంటలపాటు జరిగిన చర్చకు ఆయన సమాధాన మిచ్చారు.

అత్యవసర పరిస్థితి కాలంలోవార్తాసంస్థలు అధికార పార్టీ చెప్పుచేతల్లో వుండే పరికరంగా వాడుకునేందుకు గాను సమాచార్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అందువల్ల దాహటంగా చేసిన ఈ విలీకరణను రద్దుచేసి అందుకుముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

యథాపూర్వ స్థితిని పునరుద్ధరించడం "మొదటి చర్య" మాత్రమేనని అంతకు ముందున్న పరిస్థితికూడా చాలా మంచిదని చెప్పలేనని శ్రీ అద్వాని అన్నారు.

మంత్రి సమాధానానికి కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి పార్వతీకృష్ణన్ అభ్యంతరం తెలుపుతూ వార్తాపత్రికల స్థూల ఆదాయంలో కొంత శాతాన్ని వార్తాసంస్థలకు చందాగా చెల్లించేలా చూస్తారా అని ప్రశ్నించారు. వార్తా సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు అనేక సూచనలు చేయబడ్డాయని, నెలకొల్పనున్న నూతన ప్రెస్‌కమిషన్ వివిధ అంశాలను పరిశీలించి వార్తాసంస్థలతోసహా మొత్తం పత్రికారంగం అభివృద్ధికి సాయపడగలదన్న ఆశాభావాన్ని అద్వాని వ్యక్తం చేశారు.

12 రోజుల తరువాత శిథిలాల నుండి ప్రాణాలతో బయటపడ్డ పసిగేదెదూడ

అవనిగడ్డ, డిసెంబరు 1

గత నెల 19వ తేదీ [illegible] గ్రామంలోని శిథిలాలనుండి [illegible] నిన్న బయటికి తీశారు. [illegible] వెంటనే ఆడిషనల్ ఎ. డి. ఓ. శ్రీ ఎం. ఎస్. [illegible] పశువుల ఆసుపత్రికి తరలించారు. [illegible] ఇంజక్షన్లు ఇచ్చారు.

ఏమాత్రం ఆహారం లేకుండా 12 రోజులపాటు [illegible] శ్రీ కృష్ణారావు అన్నారు. [illegible] ప్రత్యేక [illegible] డి. ఎ. ఆర్. ఓ. శ్రీ పి. రామకృష్ణారావు ఈ సమాచారం అందజేశారు.

గుంటూరు పట్టణంలో శ్రీ రాజశేఖర్ పర్యటన

గుంటూరు, డిసెంబరు 1

గుంటూరు పట్టణంలోని తుపాను బాధిత ప్రాంతాలలో భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడు పర్యటించిబాధితులను పరామర్శించారు.

శ్రీ రాజశేఖర్ వెంట పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కనపర్తి నాగయ్య, సహాయ కార్యదర్శి శ్రీ జి.వి. కృష్ణారావులు వున్నారు.

సంగడిగుంటలో ఏటుకూరు రోడ్డు, డి. సంజీవయ్య నగర్, ఇందిరా నగర్, మార్కెటింగ్‌యార్డు, గుట్టగుంటలను, ఎ.సి. కాలేజీలోని నిర్వాసితులశిబిరాన్ని సందర్శించారు.

నల్ల చెరువు ప్రాంతంలో 40మంది, గుట్టగుంటలోకొండవాగువల్ల 37మంది మరణించడానికి కారణమైన పరిస్థితులను పరిశీలించారు.

తుపాను సృష్టించిన పరిస్థితులు చాలా భయంకరంగా వున్నాయని ప్రభుత్వం తీసుకునే చర్యలు తగువిధంగాలేవని, బాధితులకు పనులు కల్పించాలని వారిని ఆదుకోవడానికి సహాయ కార్యక్రమాల నిమిత్తం సాంఘిక సేవా సంస్థలు, దాతలుఉదారంగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. (వి. వి)

పాల్వంచ ప్రజల వితరణ

పాల్వంచ, డిసెంబరు 1

తుపాను బాధితుల సహాయార్థం పాల్వంచలో వివిధ పార్టీల ఆధ్వర్యాన విరాళాల వసూళ్లు జరుగుతున్నాయి. ఈ నెల 25 వ తేదీన ఒక రోజున 70 క్వింటాళ్ళ బియ్యం అయిదు వేల విలువైన మూల వస్త్రాలు, వేయి రూపాయల విలువగల బిస్కెట్లు, గ్లాసులు, వంటసామాగ్రి వసూలయ్యాయి. వివిధ పార్టీల కార్యకర్తలు ట్రాక్టర్‌పై మైక్ అమర్చి ఇంటింటికి తిరిగి విరాళాలు వసూలు చేస్తున్నారు.

ఈ కార్యక్రమానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ నూతి వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామసర్పంచ్ శ్రీ వి. వెంకటేశ్వరరావు, మార్క్సిస్టు పార్టీ తరపున శ్రీ వల్లూరి రాఘవరావు, జనతా పార్టీ తరపున శ్రీ పోటు రాజయ్యలు నాయకత్వం వహిస్తున్నారు.

కాకినాడ ఇంజనీరింగు కళాశాల సిబ్బందిచే

కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది ముఖ్యమంత్రి తుపాను సహాయనిధికి ఒక రోజు వేతనం రు.3వేలు విరాళంగాఇచ్చారని టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరామారావు తెలిపారు.

కాకినాడ రోటరీక్లబ్

కాకినాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ సి. యస్. రత్నరాజు విజ్ఞప్తి మేరకు క్లబ్ సభ్యులు రు. 1438లు తుపాను బాధిత సహాయ నిధిని విరాళంగా యిచ్చారు.

రామచంద్రపురంలో ఎ. ఎస్. ఎమ్. కళాశాల

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం ఎ. ఎస్. ఎం. కళాశాల పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం విద్యార్థులు తుపాను బాధితుల సహాయార్థం రు. 3 వేల విరాళాలను వసూలు చేశారు. శ్రీ రెడ్డి వీర్రాజు రు. 800 విలువగల 10 చీరలు, 40 జాకెట్లు, 40 జాకెట్‌ముక్కలు యిచ్చారు. కళాశాల విద్యార్థులు రు. 1000ల విరాళం యిచ్చారు. సిబ్బంది ఒక రోజు వేతనం రు. 3000 లు యిచ్చారు ఈ మొత్తాన్ని కలెక్టరుద్వారా ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీ. రుద్రయ్య చౌదరి తెలిపారు.

రాయవరం పంచాయితీ సమితి కార్యాలయం

రాయవరం పంచాయతీ సమితి కార్యాలయం సిబ్బంది ఒకరోజు వేతనం రు, 1116 లు తుపాను బాధిత సహాయనిధికి యివ్వాలని నిశ్చయించారు.

వనకొండ పంచాయితీ సిబ్బందిచే

వనకొండ గ్రామపంచాయితీ సిబ్బంది ముఖ్యమంత్రి తుపాను బాధితుల సహాయ నిధికి ఒకరోజు వేతనాన్ని యివ్వాలని నిర్ణయించింది.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ జి. యోగేశ్వరరావు అధ్యక్షతన సిబ్బంది సమావేశమై పై నిర్ణయం తీసుకున్నారు.

శ్రీశైలం ప్రాజెక్టులో

ఈ నెల 24 వ తేదీన శ్రీశైలంప్రాజెక్టులోతుపానుబాధితులసహాయార్థంవివిధవిరాళాలను వసూలుచేశారు. ఉద్యోగులు, కార్మికులు బృందాలుగా ఏర్పడి విరాళాలు వసూలు చేశారు.

ఒంగోలు పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధులచే

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులైన శ్రీ [illegible] రు. 50/- లు, శ్రీ [illegible] రు. 10/- లు, శ్రీ [illegible] మూడు రోజుల పెన్షన్ రు. 25/- లు సహాయ కమిటీకి అందచేశారు.

పసిపాపల ఆపన్నం

[illegible] (12) [illegible] (12) [illegible] (12) [illegible] (13) [illegible] 5 [illegible] 15 [illegible]

[illegible] 6. ఎస్. [illegible] 58 [illegible] 6 [illegible] 4 [illegible] 10 [illegible]

రాయవరం సమితి [illegible] బాధితుల సహాయనిధికి

[illegible]

మదర్ థెరిస్సా విజయవాడ రాక

విజయవాడ, డిసెంబరు 1

తుపాను బాధితులను పరామర్శించేందుకు ప్రపంచ సేవా సంస్థకు చెందిన మదర్ థెరిస్సా నేడిక్కడికివచ్చారు.

జల్పాయిగురి (పశ్చిమ బెంగాల్) గౌతమాలా (మధ్య అమెరికా) బంగ్లాదేశ్ తర్వాత ఆంధ్రాలోని దివి సీమను పేర్కొనవచ్చు. పై అన్ని ప్రదేశాల్లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వేలాది ప్రజలు అసువులు బాశారు. ఈ అన్ని మానవకల్లోలాలలో ఏదోగుణపాఠంనేర్వాలనిభగవంతుడు ప్రయత్నిస్తున్నాడు అని మదర్ థెరిస్సా చెప్పారు.

తుపాను సంభవించిన విషయం తాను గుజరాత్‌లో వుండగా తెలిసిందని, అప్పటి నుండి దివిసీమకు వెళ్ళి బాధితులకు సేవ చేసేందుకు ఉత్సుకతతో వున్నానని మదర్ థెరిస్సా అన్నారు.

దక్షిణ భారత చలనచిత్ర మండలి విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 2

ఆంధ్రప్రదేశ్‌లో తుపాను బీభత్సానికి గురియైన కుటుంబాలకు దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలి తరపున ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ మండలి అధ్యక్షులు శ్రీ డి. వి. యస్. రాజు ఒక ప్రకటన చేశారు.

ఈ సమయంలో డబ్బుతోపాటు బట్టలు, ఆహార పదార్థాలు, మందులు తదితర రూపాలలో ఉదారంగా, విరివిగా విరాళాలివ్వాలని, అన్ని రకాల సహాయ కార్యక్రమాలలో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలకు పూర్తి సహకారం యివ్వాలని సినిమా పరిశ్రమలోని స్టుడియో యజమానులు, నిర్మాతలు, పంపిణీదారులు, ప్రదర్శనశాలల యజమానులు, కళాకారులు, సాంకేతిక నిపుణులకు విజ్ఞప్తి చేశారు.

వింత గేదె దూడ జననం

మంగళగిరి, డిసెంబరు 1

పాత మంగళగిరిలో ఒక గేదెకు రెండు తలలు, నాలుగు కన్ను, రెండు చెవులు, నాలుగు కాళ్ళతో వింతగేదె దూడ పుట్టింది.

మూత్ర చికిత్సపై పరిశోధన

న్యూఢిల్లీ, డిసెంబరు 1

మూత్ర చికిత్సలోని సామర్థ్యంపై పరిశోధన జరపాల్సిందిగా, న్యూఢిల్లీలోని ఇండియన్ మెడిసిన్, హోమియోపతి కేంద్ర పరిశోధనామండలిని, ప్రకృతిచికిత్సా ఆసుపత్రికి చెందిన డాక్టరు వెంకట్రావును కోరడం జరిగింది.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో శ్రీయుతులు వసంతసాఠే, కె. మల్లన్నలకు ఆరోగ్యశాఖ స్టేట్ మంత్రి శ్రీ హెచ్. పి. యాదవ్ తెలియచేశారు.

పక్షవాతం, క్షయ, కాన్సర్ జబ్బులకు నమ్మకమైన చికిత్స మూత్ర చికిత్సేనని డాక్టర్లకు ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ విజ్ఞప్తి చేయలేదని మంత్రి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

శవాలు, కళేబరాల తొలగింపు

యువజన విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలచే

మచిలీపట్నం, డిసెంబరు 1

హైదరాబాద్, గుంటూరు, నందిగామల నుండి వచ్చిన యువజన సమాఖ్య విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు తుపానుకు గురైన మచిలీపట్నం తాలూకా చిన్నాపురం గ్రామం శివారు వెంకటాపురంవద్ద 12మానవశవాలను 21 జంతు కళేబరాలను తొలగించి కొన్నిటిని దహనంచేసి కొన్నింటిని పూడ్చి వేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సమాఖ్య అధ్యక్షు శ్రీ స్టాలిన్‌బాబు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెట్ల వీరయ్య, శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ ఎ. పాపారావు, శ్రీ బాబు, శ్రీ రామారావు పాల్గొన్నారు. వెంకటాపురం వద్ద తుపాన్ బాధితులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం యిక్కడ జరిగిన సభలో శ్రీ మెట్ల వీరయ్య, శ్రీ స్టాలిన్‌బాబు ప్రసంగించారు.

వారు రుద్రవరం, గుండుపాలెంలలో శవాల తొలగింపు కార్యక్రమాన్ని రేపు చేపడతారు. వాలంటీర్లకు ఈరోజు గుండుపాలెంలో శ్రీ యన్. చలమయ్య టిఫిను యిచ్చారు.

లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో రాజ్‌నారాయణ్ మహోపన్యాసం

సభ్యుల మొరలు, స్పీకర్ విజ్ఞప్తులు త్రోసివేసిన వైనం

న్యూఢిల్లీ, డిసెంబరు 1

సభలో ఆరోగ్యమంత్రి శ్రీ రాజనారాయణ సుదీర్ఘ ఉపన్యాసాలనుండి తమను రక్షించాలని నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు స్పీకర్‌కు మొరపెట్టుకున్నారు. స్పీకర్ చేసిన ప్రయత్నంకూడా విఫలమైంది.

సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సగం సమయాన్ని ఒక ప్రశ్నకు సమాధానం యివ్వడంలోనే శ్రీ రాజనారాయణ గడిపారు.

కాంగ్రెస్ సభ్యులు ఓర్పును కోల్పోతున్నట్లు పసిగట్టిన స్పీకర్ శ్రీ కె.ఎస్. హెగ్డే రెండుమూడుసార్లు జోక్యం చేసుకొని సమాధానాలు ప్రశ్నకు సంబంధించినవిగానూ, సంక్షిప్తంగానూ వుండాలని మంత్రి సహకారాన్ని కోరారు.

ప్రతిపక్ష సభ్యులు, స్పీకర్ చేసిన విజ్ఞప్తులు దాదాపు 20 నిమిషాల పాటు చెవిటివాని ముందు శంఖం ఊదినట్టుగానే వుండి పోయాయి.

ఏ విషయం దాచకుండా సభకు పూర్తి సమాచారం యివ్వడానికితనకు అవకాశం యిచ్చి తీరాల్సిందేనని 20 నిమిషాల పాటు చేసిన విజ్ఞప్తులను త్రోసివేస్తూ శ్రీ రాజనారాయణ్ తిరిగి ఉపన్యాసానికి పూనుకొన్నారు.

తాను సభ్యుడుగా వున్నప్పుడు గత ప్రభుత్వం తనకు పూర్తి సమాచారం యివ్వలేదని, మంత్రిగా యిప్పుడు పూర్తి సమాచారం యివ్వడానికి ప్రయత్నిస్తుండగా ఎందుకు నిరోధిస్తున్నారని కాంగ్రెస్ సభ్యులను ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వ విధాన సమస్యలను సవివరంగా ప్రశ్నోత్తరాలసమయంలో చర్చించాల్సిన అవసరం లేదని స్పీకర్ వ్యాఖ్యానించగా, [illegible] లేని నిబంధన వుండకూడదని సభ్యులు తెలుసుకోదలచిన సమాచారాన్ని బట్టే అది ఆధారపడి వుంటుందని శ్రీ వాణి రామ్ బాగ్రితో సహా కొందరు జనతా సభ్యులు సూచించారు.

